ISO 9001 COMPANY Sterling M :9100100959 :9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9895824336
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES MEN'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 228, పేజీలు - 09
గురువారం, నవంబర్ 23, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## 'అనంచిన్ని' హత్యకు
# కుట్ర..!



ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, ఈ దశాబ్ది ఉత్తమ పరిశోధన పాత్రికేయ అవార్డు గ్రహీత, తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంచిన్ని వెంకటేశ్వరావు ను హత్య చేయడానికి గులాబీ బృందం రూ40 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుంది. అయితే రెస్క్ ఎక్కువగా ఉండటంతో కోటిన్నరకు బేరం కుదిరింది. బట్ హైదరాబాద్ కు చెందిన ఓ ఏసిపికి ఓ అజ్ఞాతవాసి ఫోన్ చేసి 'ఓ జర్నలిస్ట్ ప్రముఖుడిని చార్మినార్ వద్ద చంపడానికి పథకం వేసినట్లు, అందుకుగాను ఓ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నుంచి డబ్బులు కూడా చెల్లించినట్లు తెలిపారు. అయితే సర్కార్ నిజస్వరూపం బయటపెడుతున్న ఏకైక పరిశోధన పాత్రికేయులు అనంచిన్ని వెంకటేశ్వరరావు ఒక్కరే కావడంతో ఆయనకు పోలీసులు భద్రత కల్పించాలని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇండిపెండెంట్‌లపై దాడులు



- స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కపై రౌడీయిజం
- దాడి పై బోరున విలపించిన బర్రెలక్క
- అండగా నిలిచిన తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం
- నేడు కొల్లాపూర్ వెళ్లనున్న జర్నలిస్టు సంఘాల అధినేతల బృందం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రౌడీ ముదిరి రాజకీయ నాయకుడిగా మారతాడని నానుడి. రాజకీయ నాయకుడిగా మారినప్పటికీ గత 'వాసనలు' పోకపోవడంతో మళ్ళీ రౌడీయిజం చెలాయిస్తున్న సంఘటనలు ఎన్నో ఎన్నెన్నో శిరీష అలియాస్ బర్రెలక్క ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పాల్గొంటుంది. ఒక మహిళ, అందులోనూ ఓ దళిత యువతి. డిగ్రీ చేసినా అందరిలాగే తనకు ఉద్యోగం రాలేదు. బర్రెలను సాకుతో జీవనం వెళ్ళదీస్తుంది. ఇప్పుడు ఎన్నికల్లో నిలబడింది. ఆమె 50 లక్షల నిరుద్యోగుల ప్రతినిధిగా మారింది. ఆమెతో ప్రజాస్వామ్యంగా పోరాడలేక దాడులకు తెగబడ్డారు. నీచుల్లారా తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం' ఆమెకు అండగా నిలబడుతుంది. ఆమె అసెంబ్లీలో కాలు పెట్టే వరకు తనకు తోడుగా ఉంటాం. ఇప్పుడు రండ్రా జర్నలిస్టులను దయచేసి కెలకొద్దు. కెలికితే ఉగ్గుపాలతో సహా కక్కిస్తాం. ఇప్పటికే రోడ్లు పట్టుకొని తిరుగుతున్నారు. ఇక ఆ బతుకు కూడా లేకుండా చేస్తాం. నిరుద్యోగ యువత తరపున ధైర్యంగా ఎన్నికల రంగంలోకి దిగుతున్న బర్రెలక్క అలియాస్ కార్నే శిరీషపై దాడి జరిగింది. ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్లలో పర్యటించింది. ఈ సమయంలో కొందరు దుండగులు ఆమె సోదరునిపై దాడి చేశారు. దీంతో బర్రెలక్క బోరున విలపించారు.

### నిరుద్యోగుల తరపున..

కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగుల తరపున స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బర్రెలక్క అలియాస్ శిరీష నిలబడిన విషయం తెలిసిందే. అయితే నామినేషన్ వేసినప్పుడు ఒంటరిగా ఉన్న బర్రెలక్కకు ఇప్పుడు నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు వస్తోంది. పోలింగ్ సమయం కూడా దగ్గరపడుతున్న సమయంలో బర్రెలక్క ప్రచారంలో వేగం పెంచింది. ఈ నేపథ్యంలోనే ఆమెపై దాడి జరిగింది.

ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె సోదరునిపై దాడి చేశారు. ఈ దాడిలో ఆమె తమ్ముడిని కొట్టారు. ఈ దాడిని గమనించిన మిగతావాళ్లు ఆ దుండగులను బెదిరించటంతో రౌడీమూక అక్కడి నుంచి పారిపోయింది.

### ఓట్లు చీల్చుతాననే భయంతోనే..

తనపై కొంత మంది రాజకీయ నాయకులు దాడి చేపించారని బర్రెలక్క ఆరోపించింది. అయితే దాడి చేసింది ఏ పార్టీ వాళ్లు అన్నది తెలిదయని చెప్పింది. రాజకీయాలు అంటేనే 'రౌడీయిజం' అని చాలా మంది అనేవారని కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం పోరాడాటానికి వస్తే తనపై ఇలా దాడులు చేస్తున్నారని కన్నీళ్లు పెట్టుకుంది. నామినేషన్ వేసిన రోజు నుంచి ఇప్పటి వరకు తనకు ఎన్నో బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అయిన ఇప్పటివరకు తాను ఎవరి పేరు కూడా బయటపెట్టలేదని చెప్పింది. పోలీసులు తనకు తనకు మద్దతుగా నిలుస్తున్న వాళ్లకు రక్షణ కల్పించాలని బర్రెలక్క డిమాండ్ చేసింది.

### ఓట్లు చీల్చుతాననే భయంతోనే..

తనపై కొంత మంది రాజకీయ నాయకులు దాడి చేపించారని బర్రెలక్క ఆరోపించింది. అయితే దాడి చేసింది ఏ పార్టీ వాళ్లు అన్నది తెలిదయని చెప్పింది. రాజకీయాలు అంటేనే 'రౌడీయిజం' అని చాలా మంది అనేవారని కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం పోరాడాటానికి వస్తే తనపై ఇలా దాడులు చేస్తున్నారని కన్నీళ్లు పెట్టుకుంది. నామినేషన్ వేసిన రోజు నుంచి ఇప్పటి వరకు తనకు ఎన్నో బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అయిన ఇప్పటివరకు తాను ఎవరి పేరు కూడా బయటపెట్టలేదని చెప్పింది. పోలీసులు తనకు తనకు మద్దతుగా నిలుస్తున్న వాళ్లకు రక్షణ కల్పించాలని బర్రెలక్క డిమాండ్ చేసింది.

### బర్రెలక్క మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలు

ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న బర్రెలక్కకు యువత నుండి మంచి మద్దత్తు లభిస్తోంది. తాజాగా, ఆకట్టుకునేలా మేనిఫెస్టో విడుదల చేసి మరింత సంచలనంగా మారారు బర్రెలక్క

రైలక్క మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలు:

- నిరుద్యోగుల అంశంపై అసెంబ్లీలో ప్రశ్నిస్తా. సరైన సమయంలో నోటిఫికేషన్లు వచ్చేలా నిలదీస్తా
- పేదలకి ఇండ్ల నిర్మాణం కోసం కృషి చేస్తా
- ఆర్టికల్ 41 ప్రకారం నిరుద్యోగులకు భృతి ఇప్పిస్తా
- ప్రతి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు
- ఉచిత విద్య, వైద్యం కోసం పాటుపడుతా
- నిరుద్యోగులకు ప్రత్యేక కోర్సులు - ఫ్రీ కోచింగ్
- యువత ఉన్నత చదువులకు ఫ్రీ కోచింగ్.



### బర్రెలకకు అండగా తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం(టిజెఎస్ఎస్)

బర్రెలక్కపై జరిగిన దాడిని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, తెలంగాణ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, అఖిల భారత వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జాతీయ అధ్యక్షులు కె.కోటేశ్వర్ రావు, నామాల విశ్వేశ్వ రావు, బెలిద హరినాథ్, రవికుమార్, సిహెచ్.వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండించారు. బుధవారం కొల్లాపూర్ వెళ్లి బర్రెలక్కకు అండగా నిలవాలని వారు నిర్ణయించారు. దీంతో జర్నలిస్టు సంఘాల అధినేతల రాకతో కొల్లాపూర్ ఎన్నికల ఫలితం మారే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు, స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

## రాజస్థాన్‌లో కాంగ్రెస్ నిష్క్రమణ చారిత్రక అవసరం

### - జైపూర్‌లో ప్రధాని మోదీ

**జైపూర్ (ప్రశ్న న్యూస్)** రాజస్థాన్‌లో ఎన్నికలు సమీపిస్తోన్న వేళ.. అధికార, ప్రతిపక్షాల ప్రచార హోరు రెట్టింపు అయ్యింది. అధికార కాంగ్రెస్‌ను గద్దెదించేందుకు బీజేపీ అగ్రనాయకులు రాజస్థాన్ ఎన్నికల ప్రచారానికి క్యూ కడుతున్నారు. తాజాగా ప్రధాని నరేంద్ర మోడీ అక్కడ చేసిన రాజకీయ ప్రసంగం అక్కడి కాషాయదళంలో కొత్త ఉత్సాహాన్ని నింపినట్లయింది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ చేసిన అన్ని "తప్పుడు వాగ్దానాల" కంటే తాను ఇచ్చే హామీ చాలా ఎక్కువ అని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం నొక్కి చెప్పారు. రాష్ట్రాన్ని అవినీతి నుండి విముక్తి చేయడానికి అశోక్ గెహ్లాట్ ప్రభుత్వాన్ని సాగనంపాలని రాజస్థాన్ ప్రజలను కోరారు. పేదలు, ప్రజల సంక్షేమంపై కాంగ్రెస్ తప్పుడు విధానాలు ఎక్కడినుంచి ముగుస్తుందో మోదీ హామీ అక్కడి నుంచి మొదలవుతుందని ఆయన అన్నారు. దుంగార్‌పూర్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ దుష్టపాలనను 6లో ▶



## సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి

- పుట్టపర్తిలో సత్యసాయి 98వ జయంతి వేడుకలు
- బాబా సమాధిని దర్శించుకున్న ద్రౌపది ముర్ము
- నవంబరు 23తో ముగియనున్న ఉత్సవాలు
- స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా ద్రౌపది ముర్ము

6లో ▶



## రేవంత్‌ను ఓడిస్తే..
# పట్నంకు ప్రమోషన్

- రేవంత్ ముఖ్యమంత్రి కాలేడు
- ఆయన్ను నియోజకవర్గం నుంచి తరిమి కొట్టాలి
- కొడంగల్ సభలో కేసీఆర్ ఫైర్

**కొడంగల్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. పోలింగ్ తేదీ దగ్గరపడుతుండటంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఇవాళ గులాబీ బాస్ కేసీఆర్ కొండగల్‌లో నిర్వహించిన ప్రజాశీర్వాద సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు, అక్కడ కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. గత తొమ్మిదేళ్లలో రేవంత్ నియోజవర్గానికి చేసిందేమీ లేదని అన్నారు. రేవంత్ చరిత్ర అంతా భూకబ్జాల మయమని అభివృద్ధిని పక్కనపెట్టే సొంత లాభం కోసం రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. 'రేవంత్ పెద్ద భూ కబ్జాదారుడు. ఈ జిల్లాలో చాలా కబ్జాలు చేసిండు. 9 ఏళ్లలో రేవంత్ రెడ్డి ఏ పని చేయలేదు. వీణ్ణి తిట్టా.. వాణ్ణి తిట్టా.. ఇదే పని. రేవంత్ నోరు తెలిస్తే గబ్బు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు అమ్మకున్నడని ఆ పార్టీ నేతలే చెప్పారు. గాంధీ భవన్‌పై రాళ్లు కూడా పడ్డాయి. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారులపై తుపాకీ పట్టుకొని బయల్దేరిండు. తెలంగాణ వచ్చాక రూ. 50 లక్షలు ఇచ్చి ఎమ్మెల్యేను కొనేందుకు ప్రయత్నించి దొరికిన దొంగ రేవంత్. చిప్పకూడు తిన్నా సిగ్గు రాలేదు. జైలుకు పంపిస్తే.. అది నా మెడల్ అంటున్నడు.





ఉస్మానియా విద్యార్థులను అడ్డా కూలీలు అన్నడు. మీడియా వాళ్లను తొక్కుతా అన్నడు. నరేందర్ అలా ఎప్పుడైనా అన్నారా ? నరేందర్ ఉంటేనే కొడంగల్ అభివృద్ధి. కాంగ్రెస్‌లో 15 మంది మొపయినరు. వీళ్లు ముఖ్యమంత్రి అయ్యేది లేదు గెలిచేది లేదు. ఆ పార్టీకి 20 సీట్లు మించి రావు. రేవంత్ ముఖ్యమంత్రి అయితడని ఓట్లు వేయకండి. నరేందర్‌కు ప్రమోషన్ తప్పకుండా వస్తుంది. అతడికి సేవ చేసే అవకాశం 6లో ▶

## ఇకపై తెలంగాణలోనూ
# తిరుగుతా

- తెలంగాణ ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ తొలి ప్రసంగం
- ఇకపై తెలంగాణలోనూ తిరుగుతానని చెప్పిన జనసేనాని
- 2009లో ఆశించింది తెలంగాణలో జరగలేదని వ్యాఖ్యలు

6లో ▶



## జగన్ బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ తేదీ ఖరారు

### - అంతా రఘురామే చేస్తున్నారా.?



**న్యూఢిల్లీ/ అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది. శుక్రవారం జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టనుంది. జగన్ బెయిల్ రద్దు చేయాలంటూ సుప్రీంకోర్టులో వైసీపీ రెబల్ ఎంపీ రఘురామ కృష్ణంరాజు పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో గత పదేళ్లుగా జగన్ బెయిల్‌పై ఉన్నారని, ఆయన బెయిల్‌ను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టులో ఎంపీ రఘురామ పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన రిప్లై ఆధారంగా జగన్ బెయిల్ రద్దు పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు తీర్పును రఘురామ సుప్రీంలో 6లో ▶

# తెలంగాణ ఎన్నికల్లో సీన్ మారబోతుందా

**- కొత్త వ్యూహంతో కేసీఆర్. మళ్లీ పీకే కు పిలుపు**
**- పీకే ఎంట్రీతో అంచనాలు మారిపోనున్నాయా**
**- తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గెలుపు ఎంతో ముఖ్యం**
**- జీవన్మరణ సమస్యగా మారిన బీఆర్ఎస్ పరిస్థితి.**
**- సర్వేలన్ని కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండడంతో దిక్కుతోచని స్థితిలో కేసీఆర్.**
**- గెలవని పక్షంలో బీఆర్ఎస్ కు గడ్డు పరిస్థితి ఎదురవనుందా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మెదటి నుండి గెలుపుపై ధీమాతో ఉన్న కేసీఆర్ క్షేత్ర స్థాయిలో తాజా పరిణామాల వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మరో వారం లో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రోజు రోజుకు బీఅర్ఎస్ గ్రాఫ్ పడిపోతుండగా కాంగ్రెస్ మాత్రం విజయం వైపు దూసుకెళ్తోందని తాజా అంచనాలు చెబుతున్నాయి. అలాగే పలువురు స్ట్రాటజిస్టులు కూడా ఇదే చెబుతుండడంతో కేసీఆర్ మళ్లీ ప్రశాంత్ కిశోర్ ను పిలిపించినట్టు పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారమవుతోంది. సర్వేలన్నీ కాంగ్రెస్ కు అనుకూలంగా ఉండడంతో అలర్ట్ అయిన గులాబీ బాస్ పీకేతో మంతనాలు సాగించినట్టు తెలుస్తోంది. రాజకీయాల్లో ప్రశాంత్ కిషోర్ స్ట్రాటజీకి ఎంతో వాల్యూ ఉన్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నో పార్టీలను గద్దె ఎక్కించిన పీకేకు దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. పొలిటికల్ స్ట్రాటజిస్టులకు పీకే గురువు లాంటి వాడని చెప్పుకోవచ్చు. అలాంటి పీకే మొన్నటి దాక కేసీఆర్ కు సహకారం అందించాడు. మళ్లీ మధ్యలో ఏమైందో గాని చడీచప్పుడు లేకుండా కనుమరుగు అయ్యాడు. బీఆర్ఎస్ సొంతంగానే ప్రచార పర్వాన్ని సాగిస్తున్నది. సెలబ్రిటీలను తీసుకొచ్చి బీఆర్ఎస్ ను గెలిపించాలని పాటలు, యాడ్స్ చేయిస్తున్నది. అయిన కూడా కాంగ్రెస్ ప్రచార పర్వంలో దూసుకెళ్తుండడం సర్వేలన్నీ ఆ పార్టీకి మంచి ఫలితాలు రానున్నాయని చెపుతుండడంతో కేసీఆర్ పునరాలోచనలో పడ్డట్టు తెలుస్తోంది. మూడో సారి అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని కేసీఆర్ తపిస్తున్నారు. దీంతో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ఎన్నికలు కాక రేపుతున్నాయి. ఇదిలా ఉండగా దేశంలో పేరుగాంచిన స్ట్రాటజిస్టులు అందరు కాంగ్రెస్ కు అనుకూలంగా ట్వీట్లు చేస్తుండడంతో ఆ పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇంకా ఎన్నికలకు 9 రోజులే ఉండడంతో అప్పటిదాక తమ జోరు తగ్గించబోమని దూకుడుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త గురురాజ్ అంజన్ తన అధికారిక ట్విటర్ ఖాతాలో సంచలన ట్వీట్ చేశారు. సదరు ట్వీట్ లో ప్రముఖ పొలిటికల్ స్ట్రాటజిస్టు కేసీఆర్, కేటీఆర్ తో ప్రశాంత్ కిషోర్ ఈనెల 20న భేటి అయినట్టు పేర్కొన్నారు. దీంతో ఆ ట్వీట్ తెగ వైరల్ అవుతోంది. దాదాపు 3గంటల పాటు వారు ఎన్నికల్లో గెలుపుపై చర్చించినట్టు ఆయన రాసుకొచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్ వ్యతిరేక పవనాలు వీస్తున్నట్టు వచ్చిన ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తో అలర్ట్ అయిన గులాబీ బాస్ పీకే కు కబురు పెట్టారని గురురాజ్ చెప్పుకొచ్చారు. రానున్న రోజులు కీలకం కావడంతో గెలుపు కార్యాచరణపై సుదీర్ఘ మంతనాలు చేసినట్టు చెప్పారు. ఇంకా 9 రోజులు ఉండడంతో జనాల్లో పాజిటివ్ హైప్ తీసుకురావడం, కాంగ్రెస్ ను ఢీలా పడేలా చేయడం సహ పోల్ మేనేజ్ మెంట్ పై ఆయన ట్వీట్ ను బట్టి తెలుస్తోంది. ఎందుకంటే ఈ ఎన్నికల్లో గెలవడం బీఆర్ఎస్, కాంగ్రెస్ లకు అత్యంత కీలకం. కాంగ్రెస్ కర్నాటకలో విజయ దుందుభి మోగించిన తర్వాత ఆ పార్టీకి కనుక తెలంగాణలో విజయఢంకా మోగిస్తే సౌత్ లోని కీలక రాష్ట్రాలు ఆ పార్టీ చేతిలో ఉన్నట్టే. ఇక ఇక్కడి నుంచి విజయనాదం ఉత్తరాదికి కూడా వ్యాపించేలా చేయాలని ఆ పార్టీ ప్లాన్. ఇక బీఆర్ఎస్ కు కూడా జీవన్మరణ సమస్యే. గెలవకుంటే ఆ పార్టీకి గడ్డు పరిస్థితే రానుంది. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వానేనా అనే రీతిలో తలపడుతున్నాయి. ఈ క్రమంలో స్ట్రాటజిస్టుల ట్వీట్లు అందరిలో ఆసక్తి రేపుతున్నాయి.

# అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే, ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీపై కేసు నమోదైంది. పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్‌లోని పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు డీసీపీ రోహిత్ రాజు తెలిపారు. ప్రచార సమయం ముగిసిందని, ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ కు మంగళవారం రాత్రి 10 గంటలు దాటిన తరువాత సూచించారు. నిర్ణీణ సమయం ముగిసిన తరువాత లలితాబాగ్‌లో అక్బరుద్దీన్ ఒవైసీ ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రచారం నిలిపివేయాలని పోలీసులు సూచించారు. కానీ సంతోష్ నగర్ సీఐ శివ చంద్రపై అక్బరుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ మిమ్మల్ని పరుగులు పెట్టించాలా, నాలో ఇంకా సత్తా ఉందంటూ వేలెత్తి చూపిస్తూ పోలీసులకు వార్నింగ్ ఇచ్చారు. దాంతో పోలీస్ విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటి పలు సెక్షన్ల కింద అక్బరుద్దీన్ పై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

## - పోలీసులకు అక్బరుద్దీన్ ఒవైసీ వార్నింగ్

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ లలితాబాగ్‌లో మంగళవారం రాత్రి ప్రచారం చేశారు. అయితే రాత్రి 10 గంటలు దాటిపోయిందని ప్రచారం ఆపాలని సంతోష్ నగర్ సీఐ అక్బరుద్దీన్ కు సూచించారు. పోలీసులు చెప్పిన మాటతో అక్బరుద్దీన్ ఆవేశానికి లోనయ్యారు. నన్నే ఆపుతావా, కత్తులు దిగాయి, బుల్లెట్లు దిగాయని నాలో సత్తా తగ్గింది అనుకుంటున్నావా అంటూ పోలీసులపై మండిపడ్డారు. కనుసైగ చేస్తే చాలు పోలీసులను ఇక్కడి నుంచి పరిగెత్తిస్తామంటూ సంతోష్ నగర్ సీఐకి అక్బరుద్దీన్ వార్నింగ్ ఇచ్చారు. సమయం మించిపోయిందని పోలీసులు వారిస్తున్నా.. తన దగ్గర సైతం వాచీ ఉందని, ఇంకా 5 నిమిషాలు ప్రచారం చేసుకునే టైం ఉందని అక్బరుద్దీన్ అన్నారు. తనను ఆపడం ఎవరివల్ల కాదని, ఈ 5 నిమిషాలు కచ్చితంగా ప్రచారం చేస్తానంటూ సీఐతో వాగ్వాదానికి దిగారు. గతంలో ఉన్న ఆవేశం, సత్తా ఇంకా తనలో ఉందని, మిమ్మల్ని పరుగులు పెట్టించమంటావా అంటూ పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. మంగళవారం రాత్రి పోలీసులతో దురుసుగా ప్రవర్తిస్తూ వారి విధులకు ఆటంకం కలిగించడం, వారిని హెచ్చరించడం లాంటివి చేయడంతో పలు సెక్షన్ల కింద ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీపై సంతోష్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# రెడ్ డైరీలో కాంగ్రెస్ పార్టీ పేరు

## - ఆ అస్థిర ప్రభుత్వం మనకు అవసరమా?

నిజామాబాద్ (ప్రశ్న న్యూస్) ఇది బీఆర్ఎస్ అభివృద్ధికి, కాంగ్రెస్ అరాచకానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు అన్నారు. "పోలీసుల పేర్లను రెడ్ డైరీలో రాసుకుంటామని రేవంత్ రెడ్డి అంటున్నారు. రేవంత్ రెడ్డి గారూ... మీ బెదిరింపులకు భయపడేవాళ్లు ఎవరూ లేరు ఇక్కడ." అని హెచ్చరించారు. అధికారులు నిష్పక్షపాతంగా పనిచేస్తున్నారని, ఎన్నికల కమిషన్ పరిధిలో అధికారులు పనిచేస్తున్నారన్న విషయాన్ని మరిచిపోయి ఏదో చెద్దామని అనుకుంటే కాంగ్రెస్ పార్టీ పేరును మాత్రం తెలంగాణ ప్రజలు రెడ్ డైరీలో ఇప్పటికే రాసుకున్నారని స్పష్టం చేశారు. ఇలా దాడులకు తెగబడితే కాంగ్రెస్ పార్టీకి మనుగడ ఉండదని నిప్పులు చెరిగారు. బోధన్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి షకీల్, కార్యకర్తలపై కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన దాడిని కవిత గారు తీవ్రంగా ఖండించారు. బుధవారం (నవంబర్ 22) నిజామాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో కవిత మీడియాతో మాట్లాడారు. 80 సీట్ల కంటే ఒక్కటి తక్కువగా వచ్చినా ఏదంటే అది చేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని, ఇలాంటి సవాళ్లను 10 సార్లు చేశారని, కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని గత ఎన్నికల్లో అన్నారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా రెండు మూడు నెలలకే ప్రభుత్వం అస్థిరమైతుందని స్పష్టం చేశారు. కర్నాటకలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు కాకముందే కుమ్ములాటలు మొదలయ్యాయని, ఇప్పటికే సిద్దరామయ్య, డీకే శివ కుమార్ పోటీ పడుతుంటే కొత్తగా సతీష్ అనే కాంగ్రెస్ ఎమ్మెల్యే తానే సీఎం అవుతానని అంటున్నారని చెప్పారు. ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం జిల్లాలకు ఐటీ రంగాన్ని విస్తరిస్తోందని, కానీ ఆనాడు కాంగ్రెస్ పార్టీ జిల్లాలకు అల్లర్లను విస్తరించిందని మండిపడ్డారు. ఎవరు ఏం చేస్తారో చేసుకోండి అన్నట్లు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ బోధన్ అభ్యర్థి షకీల్ పై కాంగ్రెస్ నేతలు దాడి చేశారని, నిజామాబాద్ జిల్లాకు వచ్చిన రేవంత్ రెడ్డి కొంత బాధ్యతగా మాట్లాడుతారని అంతా అనుకున్నారని కానీ ఉల్టా పోలీసులను విమర్శిస్తున్నారని వివరించారు. ఇలా రౌడీయిజం, గూండాయిజాన్ని ప్రోత్సహించేవాళ్లకు పట్టం కట్టవద్దని, వారికి ఎక్కడికక్కడా నిరసనను తెలియజేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజాదరణ పెరుగుతోందని, దాన్ని జీర్ణం చేసుకోలేక తమ పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలపై భౌతిక దాడికి దిగడం చాలా హేయమైన అంశమని అన్నారు. రౌడీల్లా, వీధి గూండాల్లా కాపుకాసి మాటు వేసి తమ అభ్యర్థులపై దాడి చేయడం దారుణమని ఖండించారు. మొన్న దుబ్బాకలో, నిన్న మంథనిలో, ఈ రోజు బోధన్ లో జరిగిందని, కాంగ్రెస్ పార్టీ నిజమై స్వరూపం, సంస్కృతి బయటపడుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ చరిత్ర అంతా కూడా ప్రతీ చోట అల్లర్లు, అరాచకాలు, దాడులు చేయడంతోనే గడిచిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1990లో, 19191లో, 1992లో, 1998లో, 2007లో, 2012లో నిజామాబాద్, రంగారెడ్డి, నల్గొండ, హైదరాబాద్, మెదక్, అదిలాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ లో రకరకాల అల్లర్లు, గూండాయిజం పేరిట ప్రజల మధ్యలో చిచ్చు రేపారని, ప్రజల మధ్యలో అల్లకల్లోలం రేపడంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని స్పష్టం చేశారు. బోధన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి చిత్తశుద్ది ఉంటే ప్రజలు ఏమి చేస్తారో చెప్పాలని, కానీ ఇలా ఇలా గూండాయిజం, రౌడీయిజం చేయడం ఎందుకని ప్రశ్నించారు. అభద్రతాభావంతో ఉన్నారని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకొని సీట్లు తెచ్చుకోలేక తమ అభ్యర్థిపై దాడి చేస్తే వచ్చేదేమిటని అడిగారు. నిజామాబాద్



జిల్లాలో గత ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన టికెట్లను ఈ సారి ఇతరులకు ఇచ్చి తమ పార్టీ నిజామాబాద్ రూరల్ అభ్యర్థి బాజీరెడ్డి గోవర్ధన్ పై మాట్లాడుతున్నారని ఆక్షేపించారు. బాజీరెడ్డి ఆర్టీసీ చైర్మన్ గా ఉన్న సమయంలోనే ఆ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేశామని, ఉల్టా ఆర్టీసీ ఉద్యోగులకు అన్యాయం చేసినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడడం తగదని స్పష్టం చేశారు. ఎస్సారెస్పీని చూపించి ఓట్లు అడుగుతాం బీఆర్ఎస్ ఏం చూపించి ఓట్లు అడుగుతుందని రేవంత్ రెడ్డి అన్నారని, నిజామాబాద్ జిల్లాకు వచ్చి రేవంత్ రెడ్డి చూడాలని, గత కంటే మూడు రెట్ల ఆయకట్టు పెరిగిందని స్పష్టం చేశారు. ఆ ప్రాజెక్టును జవహార్ లాల్ నెహ్రూమొదలుపెడితే తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పూర్తి చేశారని వివరించారు. ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు వరకు నీళ్లు ఇస్తున్నదని సీఎం కేసీఆర్ అని, కాబట్టి ఎస్సారెస్పీ గురంచి మాట్లాడే అధికారం, హక్కుకాంగ్రెస్ పార్టీకి లేదని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ పార్టీకి నిజామాబాద్ జిల్లాలో ఓటు అడిగే హక్కు లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ సీతారాం నాయక్, మేయర్ దండు నీతు కిరణ్, సీనియర్ పార్టీ నాయకులు అలీమ్, రాజా రామ్ యాదవ్, మధు, ఖుద్దుస్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మను తిట్టే స్థాయి కేసీఆర్‌కు లేదు

## - ఆ ముగ్గురూ తోడుదొంగలే అన్న ఖర్గే



అలంపూర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అసలు ఇందిరా గాంధీని తిట్టే స్థాయి లేదని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం ఇందిరా గాంధీ ఏమీ చేయలేదన్న ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే అని, వారిద్దరికీ పేదల కష్టాలు పట్టవని మాట్లాడారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పాల్గొన్నారు. ఆలంపూర్ సభలో మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ప్రధాని మోదీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ముగ్గురు తోడు దొంగలేనని విమర్శించారు. దేశంలో ఉన్న మూడు పత్రికలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని అన్నారు. సుమారు 780 కోట్ల ఆస్తులను బీజేపీ ప్రభుత్వం జప్తు చేసిందని అన్నారు. ఈ మూడు పత్రికలు నెహ్రూ సొంత ఆస్తి అని, ఆయన స్థాపించిన ఆ పత్రికలు స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్య పాత్ర పోషించాయని ఖర్గే గుర్తు చేశారు.

## - ఇందిర ఎక్కడ.. కేసీఆర్ ఎక్కడ?

"తెలంగాణ ప్రజలు ఇక్కడ కాంగ్రెస్ ను గెలిపించే తీరు భారతదేశం మొత్తం ప్రతిబింబిస్తుంది. దేశంలో హరిత విప్లవం వల్లే ఆహార కొరత తీరింది. హరిత, శ్వేత విప్లవం వచ్చినప్పుడు కేసీఆర్ ఎక్కడున్నారు? ఇందిరాగాంధీని విమర్శిస్తున్నావు ఇందిరాగాంధీ ఎక్కడ.. కేసీఆర్ ఎక్కడ ఫామ్ హౌస్‌లో కూర్చొని పరిపాలిస్తున్నావు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ లేకపోతే తెలంగాణ ఎడారిలా ఉండేది. దేశంలో ఆహార ధాన్యాల కొరత తీర్చిన ప్రధాని ఇందిరా గాంధీ మాత్రమే. మోదీతో కలిసి నాటకాలు ఆడడమే కేసీఆర్‌కు తెలుసు. తెలంగాణలో అవినీతి బాగా పెరిగిపోయింది. భూమి, ఇసుక, మద్యం కుంభకోణాల్లో సీఎం కేసీఆర్ కుటుంబం కూరుకుపోయింది" అని ఖర్గే అన్నారు. నిరుపేదలను ఆదుకోవడంలో బీజేపీ, బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేస్తున్నాయని మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. 2017లో ఇచ్చిన బీఆర్ఎస్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తెలంగాణ కోసం అప్పట్లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా ఉన్న విజయశాంతి ఢిల్లీలో పార్లమెంట్‌లో తెలంగాణ కోసం స్పీకర్ పోడియంలోకి వెళ్లి 4, 5 గంటలు పోట్లాడిందని గుర్తు చేశారు. ఆ సమయంలో నువ్వు ఎక్కడున్నావని కేసీఆర్ ను ప్రశ్నించారు. కేసీఆర్ తో పాటుగా కొడుకు కేటీఆర్, కవిత, అల్లుడు హరీశ్ రావు అందరూ కలిసి తెలంగాణను దోచుకుంటున్నారని అన్నారు. ఆలంపూర్ గురించి మాట్లాడుతూ.. ఇది చాలా పవిత్రమైన ప్రాంతం అని అన్నారు. కృష్ణ, తుంగభద్రాల సంగమ ప్రాంతం అని అన్నారు.' అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.

# నిర్మల వ్యాఖ్యలు మైండ్ గేమ్‌లో భాగమా?

## - కాంగ్రెస్‌ను కార్నర్ చేసేందుకేనా?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరింది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అగ్రనేతల పర్యటనలతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. ఈ తరుణంలో బీజేపీ నేతల చేస్తోన్న వ్యాఖ్యలు బీఆర్ఎస్ నెత్తిమీద పాలు పోసేలా ఉన్నాయా ఎన్నికల ప్రచారంలో బీజేపీ వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ను కార్నర్ చేస్తోందా కారు సాఫీగా సాగేందుకు సరి కొత్త వ్యూహం తెలంగాణలో అమలవుతుందా.? అన్న వివరాల్లోకి వెళ్తే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు ఈ ఎన్నికల యుద్ధంలో ఓ కొత్త ఆయుధాన్ని ఇచ్చినట్లైంది. మొన్నటి వరకు కాంగ్రెస్ – బీఆర్ఎస్ పార్టీల మధ్య కరెంట్ వార్ జరుగుతోంది. రైతులకు మూడు గంటలు విద్యుత్ ఇస్తే చాలు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చెప్పారంటూ బీఆర్ఎస్ నేతలు ప్రతీ ఎన్నికల సభలో ప్రస్తావిస్తున్నారు. కాంగ్రెస్ కు అధికారం వస్తే తెలంగాణలో రైతులకు విద్యుత్ కోతలేనని బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్, ఆ పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్ రావు, కవితలు ప్రచారం చేస్తున్నారు. రైతులే లక్ష్యంగా గులాబీ నేతలు ప్రతీ చోట ఈ అంశాన్ని హైలెట్ చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారు. దీన్ని తిప్పికొడుతూ రేవంత్ రెడ్డి 24 గంటల కరెంటు ఎక్కడ ఇస్తున్నారో నిరూపించండి అంటూ ప్రతి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చత్తీస్ ఘడ్ నుండి విద్యుత్ కొనుగోలు చేయడమే కాకుండా యూనిట్ విద్యుత్ ను అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారని ఎదురుదాడికి దిగారు. అసలు ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పథకం అంటూ చెప్పుకొస్తున్నారు. ఇలా రెండు పార్టీల మధ్య ఉచిత విద్యుత్ అంశం పై వాదోపవాదాలు సాగుతుండగా మధ్యలో బీజేపీ ఈ వాగ్వాదంలోకి ఎంటరయింది. బీజేపీ అభ్యర్థుల ప్రచారం కోసం తెలంగాణకు వచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బావులకాడ విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టనందుకే అదనపు రుణాలు ఇవ్వలేదని ఇతర రాష్ట్రాలు మోటార్లకు మీటర్లు పెట్టినందుకే తెలంగాణా కన్నా ఎక్కువ రుణ మొత్తం ఇవ్వడం జరిగిందని క్లారిటీ ఇచ్చారు.



గతంలో ఇదే అంశాన్ని సీఎం కేసీఆర్ ప్రస్తావిస్తూ తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, 25 వేల కోట్ల రూపాయల రుణాలు మీటర్లు పెట్టలేదన్న కారణంతో ఇవ్వకుండా తొక్కిపట్టిందని చెప్పుకుంటూ వచ్చారు. నిన్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు బీఆర్ఎస్ నేతల వాదన నిజమేనని స్టాంప్ వేసినట్లయింది. నిర్మాలా సీతారామన్ వ్యాఖ్యలు చేసిన కొద్ది గంటల్లోనే మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ సహా గులాబీ నేతలంతా ఆ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఉచిత విద్యుత్ ఛాంపియన్ గులాబీ పార్టీయేనని, ఏ మాత్రం కాంగ్రెస్, బీజేపీల వైపు చూస్తే రైతులకు ఆత్మహత్యాసదృశ్యమవుతుందని ప్రచారం చేస్తున్నారు. ఇప్పటి దాకా విద్యుత్ అంశం బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా ఉంటే, ఇప్పుడు అది బీఆర్ఎస్ వర్సెస్ బీజేపీ గా మారింది. అయితే ఈ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు మద్ధతు పలికేందుకు వ్యూహాత్మకంగా బీజేపీ చేసినట్లు హస్తం నేతలు చెబుతున్నారు. తెలంగాణ ప్రజల మనసులు తమ నుండి మళ్లించి, సెంటిమెంట్ రగిల్చి కారు పార్టీకి మేలు చేసేందుకే అన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా కేవలం కాంగ్రెస్ నేతల ఇళ్లపై ఐటీ దాడులు ఇందులో భాగమేనని తమ పార్టీ అభ్యర్థులను మానసికంగా, ఆర్థికంగా దిగ్భంధించే వ్యూహంతో బీజేపీ కదులుతూ..బీఆర్ఎస్ కు మార్గనిర్దేశనం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నేతలు చెబుతున్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలు బీఆర్ఎస్ కు నైతిక మద్ధతు ఇచ్చేలా ఉన్నాయని, ఇది కారు స్పీడుకు దోహదం చేస్తాయని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. ఇదంతా ఎన్నికల యుద్ధంలో ఓటర్లను ప్రభావితం చేసే మైండ్ గేమన్నది మాత్రం సుస్పష్టం.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం

## - ఆదం సంతోష్ కుమార్



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పవనాలు ఇస్తున్నాయని ఈ కాంగ్రెస్ పార్టీ గాలిలో కారు పంచర్ అయిపోతుందని కాంగ్రెస్‌అభ్యర్థి ఆదం సంతోష్ అన్నారు. సీతాఫలమండి డివిజన్లో పాదయాత్ర నిర్వహించారు. బుధవారం రోజున సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనివాస్ నగర్, షాబాజ్ గూడా, సౌరాల బస్తీ, తదితర బస్తీలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ తనను అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హీట్ పెంచిన సవాళ్లు

## - కాంగ్రెస్‌కు 20 మాత్రమేనన్న కేసీఆర్
## - 80 వస్తాయి లెక్కపెట్టుకోవాలన్న రేవంత్





హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల ప్రచారం హిట్ పెరుగుతోంది. కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య పరస్పర సవాళ్లు చోటు చేసుకుంటున్నాయి. ఎన్నికల ప్రచారంలో పెద్దగా రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించడానికి ఇష్టపడని కేసీఆర్ ఇటీవలి కాలంలో ఆయనపై విమర్శలు గుప్పిస్తున్నారు. నేరుగా పేరు పెట్టి మండిపడుతున్నారు. తాజాగా కొడంగల్ బహిరంగసభలో ఆయన చేసిన రేవంత్ పై విరుచుకుపడ్డారు.

**- రేవంత్ సీఎం అవుతారన్నది ఫేక్ ప్రచారమన్న కేసీఆర్**

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై సీఎం కేసీఆర్ కొడంగల్ లో కీలక వ్యాఖ్యలు చేశారు.కొడంగల్ లో ఏర్పాటు చేసిన ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. జై తెలంగాణ అంటే తుపాకీతో కాలుస్తా అని రేవంత్ రెడ్డి అన్నారన్నారు. రేవంత్ రెడ్డి టికెట్లు అమ్ముకున్నాడని కాంగ్రెస్ నేతలే చెప్పారన్నారు. ఎమ్మెల్యేలను కొనేందుకు పోయి రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయాడన్నారు. చిప్పకూడు తిన్నా రేవంత్ రెడ్డికి సిగ్గు రాలేదన్నారు. కాంగ్రెస్ లో సీఎం పదవి కోసం 15 మంది పోటీ పడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి 20 సీట్లు రావన్నారు. రేవంత్ రెడ్డి పెద్ద భూకబ్జాదారుడన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అవతారని ప్రచారం చేస్తున్నారని.. కానీ అదంతా ఫేక్ అన్నారు. ఆ ప్రచారాన్ని నమ్మవద్దన్నారు.

**- 80 సీట్లు వస్తాయన్న రేవంత్ రెడ్డి**

బుధవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. పదవి పోతుందన్న భయంతో కేసీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు 20 సీట్లు కూడా రావని అంటున్నాడని నిజామాబాద్ రూరల్ గడ్డ మీది నుంచి సూటిగా సవాల్ చేస్తున్నా గుర్తుపెట్టుకో బిడ్డా కాంగ్రెస్‌కు 80 సీట్ల కంటే ఎక్కువే రాబోతున్నాయి. డిసెంబర్ 3వ తేదీన లెక్కపెట్టుకోవాలని ఛాలెంజ్ చేశారు. వితను ఓడించినప్పటి నుంచి కేసీఆర్ నిజామాబాద్ జిల్లాపై కక్ష పెంచుకున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్‌కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఈ ప్రాంతంలోని ఎర్రజొన్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయలేదని, షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించలేదని, పసుపు రైతులను పట్టించుకోలేదని విమర్శించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదన్నారు. ఎన్నికలు రాగానే కేసీఆర్ బక్క పలుచని వ్యక్తి అంటూ ప్రచారం చేస్తున్నాడని వందల కోట్లు, వేల ఎకరాలు దోచుకునేటప్పుడు కేసీఆర్, కేటీఆర్‌లు పోటీ పడతారని ప్రజలకు సేవా చేయాలన్నప్పుడు మాత్రం కేసీఆర్ బక్క పలుచని వాడు, కేటీఆర్ తిరుగుబోతు అవుతున్నాడని విమర్శించారు.

**- మేడిగడ్డను చూపించి ఓట్లు అడగాలని రేవంత్ సవాల్**

కేసీఆర్ ఇందిరమ్మ రాజ్యంపై మాట్లాడుతున్నాడని.. బరాబర్ ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామన్నారు. మేము కట్టిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టును చూపించి కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని..

కేసీఆర్ మేడిగడ్డను చూపించి ఓట్లు అడగాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ మూతిమీదున్న మీసాలున్న మొనగాడివే అయితే ఈ ఛాలెంజ్‌కు అంగీకరించాలన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో బీఆర్ఎస్ పార్టీని బొందపెట్టే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఆరు గ్యారెంటీలతో పాటు పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తామన్నారు. బీఆర్ఎస్ ఉంటే 2 వేలే పింఛన్ ఇస్తారని అదే కేసీఆర్‌ను బొంద పెడితే ఇందిరమ్మ రాజ్యంలో 4 వేల పింఛన్ ఇస్తామన్నారు.

# కేసీఆర్ కు రేవంత్ రెడ్డి కౌంటర్

**ఈ ఎన్నికలు ఆశామాషీ ఎన్నికలు కాదు**
**దమ్ముంటే కేసీఆర్ నా సవాల్ ను స్వీకరించాలి రేవంత్ రెడ్డి**
**పదేళ్లలో పోడు భూముల సమస్య తీర్చలేదు**
**మంచిప్ప ప్రాజెక్టును పూర్తిచేయలేదు**





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ రూరల్ ఈ ఎన్నికలు ఆశామాషీ ఎన్నికలు కాదు పదేళ్లలో పోడు భూముల సమస్య తీర్చలేదు. లంబాడాలను ఆదుకోలేదు మంచిప్ప ప్రాజెక్టును పూర్తిచేయలేదు. వందరోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పి పదేళ్లయినా హామీ నెరవేర్చలేదు.కవితను ఇక్కడి రైతాంగం బండకేసి కొట్టారు.అందుకే అప్పటి నుంచి కేసీఆర్ ఈ ప్రాంత రైతులపై కక్ష కట్టిండ్రు.బాజిరెడ్డి గోవర్ధన్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ కార్మికుల హక్కులను కాలరాశారు.50మంది ఆర్టీసీ కార్మికులను పొట్టనబెట్టుకున్నారు.కేసీఆర్ కు రేవంత్ రెడ్డి కౌంటర్కేసీఆర్ కు పదవి పోతుందన్న భయంపట్టుకుంది.
మతి తప్పి మాట్లాడుతుండో. మందేసి మాట్లాడుతుండో తెలియదు.కాంగ్రెస్ కు 20 సీట్లు కూడా రావని కేసీఆర్ మాట్లాడుతుండునిజామాబాద్ సాక్షిగా కేసీఆర్ కు చెబుతున్నా.80 సీట్ల కంటే ఒక్క సీటు తగ్గకుండా ప్రజలు కాంగ్రెస్ ను గెలిపిస్తారు.80కి ఒక్క సీటు తగ్గినా ఏ శిక్షకైనా సిద్ధం బక్కోన్ని బక్కోన్ని అని చెప్పుకునే కేసీఆర్. లక్ష కోట్లు దిగమింగాడు.10వేల ఎకరాలు ఆక్రమించుకున్నారుఅందుకే ఈ ఎన్నికల్లో కేసీఆర్ కు తగిన గుణపాఠం చెప్పాలినిజామాబాద్ జిల్లా రైతులు ఆత్మ గౌరవంతో బ్రతుకుతారు.ఆర్టీసీ కార్మికులను పొట్టనపెట్టుకున్న బాజిరెడ్డి గోవర్ధన్ ను వంద మీటర్ల గోతి తీసి పాతిపెట్టాలిఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి నుంచి అధిష్టానం నన్ను బరిలోకి దించింది.నిజామాబాద్ జిల్లా ప్రజలు ఎటువైపు ఉంటారో. ఆ పార్టీనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది.జిల్లాలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ ను గెలిపించాలి.శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును చూపించి మేం ఓట్లు అడుగుతాం.కాళేశ్వరం మెడిగడ్డను చూపించి కేసీఆర్ ఓట్లు అడగగలవా.దమ్ముంటే కేసీఆర్ నా సవాల్ ను స్వీకరించాలి.కేసీఆర్ గుర్తుపెట్టుకో. నీ దొరల రాజ్యాన్ని, దొంగల రాజ్యాన్ని పొలిమేరల వరకు తరిమి తరిమి గోతి తవ్వి బొందపెడతాంబరాబర్ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం. ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, ఆకుల లలిత, ఇమ్మడి గోపి, సీనియర్ నాయకుడు చెలిమెల నరసయ్య, పుప్పల సుభాష్, హమీద్, గాదరి మనోహర్, వై గంగారెడ్డి అరుగుల పెద్ద బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారు జోరుగా నడుస్తుంది



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఇంటింటికి ధర్పల్లి ప్రచారంలో భాగంగ టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, సర్పంచ్ ఉపసర్పంచ్ భరత రాణి, పీసు రాజు పాల్, కిషోర్, ప్రతి ఇంటికి వెళ్లి టిఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలను కెసిఆర్ చేసిన సేవలను మన ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మనల్ని ఆదుకున్న తీరు చెపుతున్నారు. సిఎంఆర్ చెక్కులు, షాది ముబారక్, కల్యాణ లక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఇంటింటికి తెలియజేశారు.

# మంచిప్ప ప్రాజెక్టు విషయంలో ఏ చర్చ కైనా సిద్ధం దినేష్ కులచారి





జక్రాన్ పల్లి(ప్రశ్న న్యూస్)నిజమాబాద్ రూరల్ బిజెపి అభ్యర్థి దినేష్ కులాచారి జక్రాన్పల్లి మండలం బ్రాహ్మణపల్లి, తొర్లికొండ సంతోష్ నగర్, మనోహరాబాద్,పడకల్ ,జక్రాన్ పల్లి పుప్పలపల్లి తండా గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పద్మా రెడ్డి సీనియర్ గిరిజన నాయకులు బిలోజి నాయక్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మహారాష్ట్ర ఎమ్మెల్సీ నీలే నాయక్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ పోషన్న తొర్లికొండ మాజీ సర్పంచ్ బాలయ్య కొప్పు రాజేంద్ర సంజీవ్ గౌడ్,దినేష్ కరుణ్ తిరుపతి రెడ్డి గంగారెడ్డి సీనియర్ నాయకులు జక్రాన్పల్లి మండల శాఖ కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ అనేక వాగ్దానాలు ఇచ్చి మోసం చేసిన బాజిరెడ్డి గోవర్ధన్ ని మరొక్కసారి మహిళలు రైతన్నలు యువకులు ఆలోచించి వారిని ఉడగొట్టాలని పేదల సంక్షేమం కోసం బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే పార్టీ భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు మీద ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరుకుంటున్నాను అదేవిధంగా బాజిరెడ్డి గోవర్ధన్ కి సవాలు విసరడం జరిగింది మంచిప్ప ప్రాజెక్టు విషయంలో ఏ చర్చ కైనా సిద్ధం మంచిప్ప గ్రామంలో ఉన్నటువంటి గండి మైసమ్మ కు నేను శనివారం రోజున ఉదయం 8 గంటలకు వస్తాను మీరు సిద్ధమేనా నేను మంచిప్పా ప్రజలకు హామీ ఇస్తున్న ఒక్క ఎకరాము కూడా నష్టపోకుండా లక్ష ఎకరాలకు నిజామాబాద్ రూరల్ ప్రాంతానికి సాగునీరు అందించడమే నా లక్ష్యంగా నేను ముందుకు వెళుతున్న కావున నన్ను ఆశీర్వదించండి ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామాలకు వచ్చి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని మీ ముందుకు వచ్చి నేను తెలియజేస్తున్నాను కమలం పువ్వుకు ఓటు వేసి భారతీయ జనతా పార్టీ నీ బలపరచాలని కోరుకుంటున్న

## చిల్కానగర్ ముదిరాజ్ సంఘం
# ఆత్మీయ సమావేశం



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) చిల్కానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం సమావేశం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ ముదిరాజ్ సంఘం భవన్ లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరైనారు.ముదిరాజ్ సంఘం ఏర్పాటుచేసిన సభలో బండారి లక్ష్మారెడ్డి ని,రాగిడి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించడం జరిగింది, ముదిరాజ్ సంఘం వారు తమ సంపూర్ణ పూర్తి మద్దతు ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఉంటుందని సభాముఖంగా తెలియజేసారు. వారి సంగం సమస్యలు ప్రధాన సమస్య వారికి వారి దృష్టికి రావడం జరిగింది. అనంతరం బండారి లక్ష్మారెడ్డి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం వారు అడిగిన సమస్యలను గెలిచిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని కావున రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోని ప్రతి ఒక్కరికి కరపత్ర రూపంలో పంపిణీ చేస్తూ ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులందరూ బండారి లక్ష్మారెడ్డి నాయకత్వం బలపరచాలని కారు గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంగం సభ్యులు ప్రధాన కార్యదర్శి పంగ సత్యనారాయణ ముదిరాజ్ సంఘం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

## బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ లో గెలుపు ఖాయం: రాగిడి లక్ష్మారెడ్డి





ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు,ఆకర్షితులై హబ్సిగూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు గడ్డం వెంకట్ సాయి ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ కు చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పారుపల్లి హనుమంతరావు, పిసరి శంకర్,నాగుల శ్రీనివాస్, సుధాకర్, సుదర్శన్ రెడ్డి, రంజిత్ సింగ్, సునీల్,ఇమ్రాన్, ప్రభావతి గుప్త, కవిత, నిర్మల,శంకరయ్య గౌడ్, రమేష్, సలీం, రాము, సంతోష్, మల్లారెడ్డి, బిజెపి నుండి సుమారు 200 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పారుపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై, బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోని చూసి హర్షం వ్యక్తం చేస్తూ, కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని బలంగా నమ్మి, బండారి లక్ష్మారెడ్డి కి తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు.రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని బండారి లక్ష్మారెడ్డి విజయం నల్లేరు మీద నడికేనని ఎక్కడికి వెళ్లినా ప్రజలు బండారి లక్ష్మారెడ్డికి తమ మద్దతును తెలియజేస్తున్నారని ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి నగర్ లో పాదయాత్ర నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని అలాగే బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డాక్టర్ బి. వి.చారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలేరు నవీన్, నరేందర్ రాజు, శ్రీనివాస్, అక్బర్, ఏకాంత్ రావు, చిన్న, గణేష్, హరీష్ చారి, బిఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు,సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న
# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

- కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధి కి పట్టం కడుదాం
- ఎన్నికల ప్రచారంలో అభ్యర్థి గాంధీకి అడుగడుగునా అపూర్వ స్వాగతం
- మంగళ హారతుల పట్టి స్వాగతం పలికిన మహిళలు
 -అడుగడుగునా జన నీరాజనం పూల వర్షం
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గా గాంధీని
 అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటాం
- మియాపూర్ లో గాంధీ ప్రచారంలో దండులా బిఆర్ఎస్ శ్రేణులు





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలుపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు.డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్, సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు,రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూర దృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మేడ్చల్ ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో
# భారీగా మద్యం సీసాల పట్టివేత



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో బుధవారం రోజు ఉదయం మేడ్చల్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నవనీత ఆధ్వర్యంలో నిర్వహించిన దాడులలో అక్రమంగా మద్యం అమ్మకాలు జరుపుతున్నటువంటి 122 బాటిల మద్యం పట్టుబడ్డట్టు ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నవనిత తెలిపారు ఇట్టి బాటిలను గిమ్మాపూర్ కి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు బండి మల్లేష్ గౌడ్, బండి ప్రమీల, అనే వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు పత్రికా ప్రకటనలో వెల్లడించారు పత్రికా ప్రకటనలో భాగంగా ఎస్ హెచ్ ఓ నవనీత మాట్లాడుతూ బుధవారం రోజు మధ్యాహ్నం ఉన్నంత అధికారుల ఆదేశాల మేరకు మేడ్చల్ పరిధిలోనున్న గేటెడ్ కమ్యూనిటీ నిర్వాహకులను సమావేశపరిచి ఎలాంటి అనుమతులు లేకుండా లిక్కర్ పార్టీలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిపారు, క్లబ్ హౌస్ ల పైన నిఘా ఏర్పాట్లు చేసినట్లుగా తెలిపారు ఈ సందర్భంగా ఎవరైనా అనుమానంగా లిక్కర్ సరఫరా చేస్తున్నట్లయితే మేడ్చల్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ కి సమాచారం అందించాలని సిఐ నవనిత తెలిపారు ఉదయం నిర్వహించినటువంటి దాడులలో ఎస్ఐ లు రాఘవ, యూసుఫ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు

# భక్తి శ్రద్ధలతో అన్నకూట కార్యక్రమం



సుల్తాన్ బజార్ (ప్రశ్న న్యూస్) సుల్తాన్ బజార్ పరిధిలోని కృపారాంబాగ్ ప్రాంతంలో ఉన్న ధనలక్ష్మీ మాతా దేవాలయంలో అన్నకూట కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసి రకరకాల స్వీట్లుతో పాటు తిను బండారాలను నైవేద్యంగా సమర్పించారు.



అనంతరం సాయంత్రం 6 గంటల నుండి అన్న ప్రసాధ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల ఉన్న కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గోని కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.

# మూసాపేటలో ఎమ్మెల్యే కృష్ణారావు ప్రజా ఆశీర్వాద ర్యాలీ

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేవైఎం నాయకులు పృథ్వి



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఎం కేసీఆర్ పటిష్టమైన



చర్యలు తీసుకున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు స్పష్టం చేశారు. మూసాపేటలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద ర్యాలీని చేపట్టగా, మాజీ కార్పొరేటర్ టు శ్రావణ్ కుమార్ తో కలిసి ర్యాలీలు నిర్వహించారు. ఎటువంటి విభేదాగాలు లేకుండా ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ముందుకు సాగుతున్నారని, కేసిఆర్ పాలనలో ప్రజలకు కావలసిన ప్రతి అవసరం తీరుస్తూ కొరత లేకుండా చర్యలు చేపట్టిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. మూసాపేటలో ఎక్కువ శ్రీకాకుళం ఒరిస్సా ప్రాంతాలకు ప్రజలు నివసిస్తు ఉంటున్నారు, వారందరి కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఫలాలు అందించిన ప్రభుత్వం కెసిఆర్ ది అని వివరించారు. ర్యాలీలో భాగంగా మూసాపేట ఇందిరా గాంధీ విగ్రహం నుండి మొదలైన ర్యాలీ జనతా నగర్ యాదవ బస్తీ గుడిసెట్ రోడ్ భరత్ నగర్, అవంతి నగర్ తోట



బబ్బుగూడ ప్రాంతాల మీదుగా సాగింది.

### బిఆర్ఎస్ లో చేరిన బీజేవైఎం ఉపాధ్యక్షుడు పృథ్వీ..

మేడ్చల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు పృథ్వి రాజీనామా చేసి, మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ పార్టీ కండువా కప్పి తనను పార్టీలోకి ఆహ్వానించారు ఆ తర్వాత బిజెపి తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టారు బిజెపి పార్టీ కోసం పనిచేసిన నేతలకు టికెట్ ఇవ్వకుండా జనసేన పార్టీ నేతలకు టికెట్ ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మాధవరం కృష్ణారావు గెలుపు కోసం పనిచేస్తానే పృథ్వి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కేటీఆర్ రోడ్డు షోతో
# కంటోన్మెంట్ బిఆరెఎస్ లో బుస్తు



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ మంత్రి కేటీఆర్ రోడ్ షో నూతన ఉత్తేజాన్ని నింపింది. దివంగత నేత సాయన్న కూతురిగా ప్రజల్లోకి వచ్చిన లాస్య నందితను ప్రజలు దీవిస్తారని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలు మారే నేతలకు, ఊసరవెల్లిలా రంగులు మార్చే వారికి చెక్ పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా ఓట్లకు విజ్ఞప్తి చేశారు. కేటీఆర్ ఇచ్చిన బూస్టుతో పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రచారంలో జోరుగా ముందుకు సాగుతున్నారు . ఓవైపు అభ్యర్థి లాస్య,నివేదిత, కంటోన్మెంట్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జక్కుల మహేశ్వర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు తాగునీరు సాగునీరు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెన్షన్ ఇలా ఒక్కొక్క పథకాన్ని ప్రజల దృష్టికి తీసుకు వెళ్తూ కారు గుర్తుపై ఓటు వేసి టిఆర్ఎస్ పార్టీ గెలుపులో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. నేతలందరూ కలిసి ఐక్యంగా ముందుకు సాగితే విజయం టిఆర్ఎస్ పార్టీదే అని కేటీఆర్ దిశా నిర్దేశం చేసిన విధానాన్ని అమలు చేస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు.జెఎంఆర్ ఒకటో వార్డులో పెన్షన్ లైన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించగా,నివేదిత ఐదో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించి లాస్య నందితకు మద్దతుగా నిలిచారు.కారు గెలుపు ఖాయమని 50 వేల మెజారిటీతో లాస్య గెలుస్తుందని స్థానిక నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రజల నుండి మద్దతు కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉద్యమకారులు ప్రభు గుప్తా,నర్సింహా, సురేష్ యాదవ్,సిఖేందర్, విజయ్, శ్రీధర్ స్థానిక నేతలు కార్యకర్తలు వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని
# అందుకే కాంగ్రెస్ పార్టీ పతనం

### – బీజేపీ నాయకురాలు ఎం. రాజేశ్వరి



సికింద్రాబాద్( ప్రశ్న న్యూస్) ఈనెల 19 తేదీన గుజరాత్ లో జరిగిన భారత్ ఆస్ట్రేలియా దేశాల మధ్య ప్రపంచ క్రికెట్ ఫైనల్ ఆటను వీక్షించడానికి భారత క్రికెట్ ఆటగాళ్ళలో మనోధైర్యం నింపడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వస్తే మోదీ రావడం వల్లే భారత్ ఓడిపోయిందని మోదీ ఓ శని శకునం సంభోదించడం ఆయన రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం అని బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ మల్లేశ్వరపు రాజేశ్వరి విమర్శించారు. గతంలో పనిచేసిన కాంగ్రెస్ ప్రధానమంత్రులు దసరా, దీపావళి లాంటి పండుగలు కుటుంబ సభ్యులతో గడిపితే ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ సరిహద్దుల్లో ప్రాణాలకు తెగించి మనందరిని సురక్షితంగా కాపడుతున్న దేశ సైనికులతో గడుపుతున్నారని ప్రధాని ఇచ్చే మనోధైర్యం వల్ల భారత భూభాగంలోకి చొరబాటుదారులు రావాలంటే జంకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ హాయంలో నిత్యం సైనికులు చనిపోయేవారని శత్రుదేశాల చొరబాటుదారులకు లెక్కేలేదని అన్నారు. రాహుల్ గాంధీ లెగ్ ఐరన్ లెగ్ అని 65 సంవత్సరాలపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ అధ్యక్షుడు అయ్యాకనే పార్టీ పతనం ప్రారంభం అయి 42 ఎంపీలతో సరిపెట్టుకునే స్థితికి దిగజారిందని ఎద్దేవాచేశారు. నరేంద్రమోడీని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించగానే ఎవరి మద్దతు లేకుండా 303 సీట్లతో అధికారంలోకి వచ్చిందని కొనియాడారు. మోదీ ని విమర్శించే రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సూర్యునిపై ఉమ్మేస్తే తనమోహం మీద పడుతుంది అని తెలుసుకోలేని అపరిపక్వత కలిగిన దేశభక్తి లేని రాహుల్ గాంధీని భవిష్యత్ ప్రధానిగా కాంగ్రెస్ పార్టీ ఊహించుకోవడం సిగ్గుచేటని గతంలో కూడ భరతమాత అంటే ఎవరని అసలు భరతమాత ఉన్నదా అని అని అనుచిత వ్యాఖ్యలు చేసి దేశాన్ని కించపరచారని దేశభక్తి అనేది కాంగ్రెస్ డిఎన్ఏ లోనే లేదని అందుకే దేశభక్తి కలిగిన బీజేపీకే ఓటయ్యాలని అన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

- ఈవీఎంలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి
- అచ్చంపేట నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్



**నాగర్ కర్నూల్** ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారుల (పీఓల)దేనని అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న రెండోవ విడత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వహించగలరని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్‌లను తప్పనిసరిగా సరిచూసుకోవాలన్నారు. పీఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి తీసుకువెళ్లే ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈనెల 29వ తేదీన వారికి కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని రిపోర్ట్ చేయాలని సూచించారు.పివో, ఏపీఓలు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు.ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత సెక్టర్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, పదరా తాహసిల్దార్ తబిత, తహసీల్దార్ బల్మూర్ సలీముద్దీన్, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, శ్రీకాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు పర్యవేక్షించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్



**నాగర్ కర్నూల్** జిల్లాలో మూడు నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నుండే హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోలింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగే హోం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్ కు సంబంధించిన పూర్తి ప్రక్రియను, ఓటింగ్ అంశాలను రాజకీయ పార్టీలకు ముందస్తుగానే తెలియజేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోస్టల్ బ్యాలెట్ హోమ్ ఓటింగ్ పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు కూడా పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటింగ్ ప్రక్రియను పోలీస్ భద్రతతో, పూర్తిగా వీడియో కవరేజ్ చేస్తున్నట్లు తెలిపారు.హోమ్ ఓటింగ్ తో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కూడా రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను నిర్వహించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని సూచించారు.
రాజకీయ పార్టీల ప్రతినిధులు కొల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ ఉన్న శిరీష బర్రెలక్క కుటుంబ సభ్యులపై జరిగిన దాడి ఘటనను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.జరిగిన ఘటనను ఆధారం చేసుకుని శిరీష కు భద్రతను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వారికి తెలిపారు.
ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతినిధులు జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, వివిధ రాజకీయ పార్టీల నుండి వెంకటయ్య, శివశంకర్, బాలకృష్ణ ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

- ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు
- స్వేచ్ఛయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి
- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల** శాసనసభ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్వేచ్ఛాయుత వాతవరణం లో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక (క్రిటికల్) గ్రామాలను, అక్కడి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్నీ ఏర్పాట్లు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే శాసనసభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు పోకుండా, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రలోభాల గురి చేసిన భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఎస్పీ తో పాటు డి.ఎస్.పి రవీంద్ర రెడ్డి, మెట్ పల్లి సీఐ లక్ష్మి నారాయణ, ఎస్.ఐ లు ఉమసాగర్ పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరిలో అన్నామలై రోడ్ షో

**అల్వాల్** మల్కాజిరి నియోజకవర్గ భాజపా అభ్యర్థి రామచంద్రావు మద్దతుగా తమిళనాడు భాజపా అధ్యక్షుడు అన్నామలై రోడ్ షో నిర్వహించారు.. లోతుకుంట నుండి అల్వాల్ వరకు పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహిస్తూ ప్రజలకు అభివాదం చేశారు.. మల్కాజిరి అభ్యర్థి రామ్చందరావును భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నమలై కోరారు.. తెలంగాణలో భాజపా ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ప్రజలంతా బాజాపా వైపు ఉన్నారనిధీమా చేశారు..

# విజయవాడలో హీరోయిన్ పాయల్ రాజ్పుత్ సందడి

**విజయవాడ** విజయవాడలో బుధవారం హీరోయిన్ పాయల్ రాజ్పుత్ సందడి చేశారు. ఆమె నటించిన 'మంగళవారం' చిత్రం ఇటీవల రిలీజై పాజిటివ్ టాక్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె నగరంలోని ఓ థియేటర్లో యూనిట్ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఉహించిన దాని కంటే సినిమా గొప్ప విజయం సాధించిందని తెలిపారు. 'మంగళవారం' కచ్చితంగా థియేటర్లకు వెళ్లి చూడాల్సిన చిత్రం అని తెలిపారు.

# జీవన్‌రెడ్డి గెలుపు కోసం చిన్నారుల ఆరాటం

- చేతి గుర్తుకు ఓటువేయాలని కోరుతూ
- సోషల్ మీడియాలో ప్రచారం



**జగిత్యాల** జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కోసం మూడేళ్ల చిన్నారులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ అందరిని ఆకర్షిస్తున్నారు. ఇంకా కొందరు చిన్నారులు కిడ్డి బ్యాంకుల్లో, పేరెంట్స్ పిల్లల అవసరాలకోసనీ ఇస్తే దాచుకున్న డబ్బులను సైతం కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఎన్నికల ఖర్చు కోసం విరాళాలు ఇస్తూ ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ లభిస్తుండడంతో జీవన్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు.40 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ అందించారని ఈసారి జీవన్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించుకుంటామని గ్రామాల్లో ప్రజలు ఎవరికి వారే తామే అభ్యర్థిమనే భావించి ప్రచారం చేస్తున్నారు.అలాగే జగిత్యాల పట్టణం అశోక్ నగర్ కు చెందిన సార ఆయాన్స్ రెడ్డి, సార అద్విరెడ్డి అనే మూడు సంవత్సరాల కవల పిల్లలు జీవన్ రెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ జెండాలు పట్టుకుని, ఆరు గ్యారంటీల కరపత్రాలను ప్రదర్శిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.పెద్దలు, అమ్మలు, అక్కలు, అన్నలు, మామలు, తాతలు, అమ్మమ్మ, నానమ్మలు,ఉద్యోగులు, మేధావులతో పాటు అన్ని వర్గాల వారు చేతి గుర్తుకు ఓటువేసి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే జీవన్ రెడ్డిని జగిత్యాల ఎమ్మెల్యే గా గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మేము మిమ్మల్ని కలుస్తూ తిరిగే వయస్సు కాకున్నప్పటికి ,కలువాలనే ఉత్సాహం ఉన్నది... ఈనెల 30 న జరిగే పోలింగ్ రోజు అన్ని తెలిసిన మీరందరు జీవన్ రెడ్డి చేతి గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని చేతులు జోడించి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల అనంతరం మిమ్మల్ని తప్పకుండా కలుస్తామంటూ , మీ దీవెనలు జీవన్ రెడ్డికి, మా కు కూడా ఉండాలని సోషల్ మీడియాలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

# సర్పంచ్‌పై దాడి చేయడం అమానుషం

- రౌడీలను గుండాలను పోషిస్తున్న బి.ఆర్.ఎస్ నాయకులు...

**కమాన్ పూర్** ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ బక్క రావు పై దాడి చేయడం అమానుషమని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న అన్నారు. ఈ మేరకు బకారావు పై దాడికి నిరసనగా రామగిరి మండలం లో బంద్ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పల్లెల్లో ప్రశాంతంగా ఎన్నికలు ప్రచారం జరుగుతుండగా అధికార బి ఆర్ ఎస్ నాయకులు ఓడేడు సర్పంచ్ బక్కారావు సతీమణితో మహా ముత్తారం మండలం లో ప్రచారం నిర్వహించుకుని వస్తుండగా వారిపై దాడి చేసి కారును ధ్వంసం చేయడం ఎంత వరకు సభ పని పేర్కొన్నారు. అలాగే బక్కన్న సతీమణి పద్మ ను మహిళ అని చూడకుండా రాత్రి వేళలో తరమడం జరిగిందని అన్నారు. అధికార పార్టీ వారికి పోలీసులు సైతం వత్తాసు పలకడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా దాడులు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో , రామగిరి మండల ప్రచార చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ కాటన్ సత్యం, ఎంపిటిసి కొప్పుల గణపతి, ఎంపీటీసీ కొట్టే సందీప్, ఓ బి సి మండల శాఖ అధ్యక్షుడు బండారి సదానందం నాగేపల్లి మాజీ సర్పంచ్ తీగల సమయ మాజీ ఎంపీపీ నీరజ తులసిరామ్, ఐఎన్టీయూసీ కోట రవీందర్, ఎస్సీసీఎల్ మండల అధ్యక్షుడు కండె పోషం, పన్నూరు గ్రామ శాఖ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఉడత శంకర్, మాజీ సర్పంచ్ బోగ లింగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ సిద్ధ మురళీకృష్ణ,, మహిళా మండలాధ్యక్షురాలు పబ్బతి రాధా,, ఎండి మున్ని,, భోగి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం...

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

**హైదరాబాద్** మంత్రి శ్రీనివాస్ యాదవ్ బుధవారం నాడు అమీర్ పేట లో ఇంటింటి ప్రచారం నిర్వహించార. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ప్రణాళికతో బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకెళ్తుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రణాలిక లేదు.. ఢిల్లీ నుండి, కర్ణాటక నుండి వచ్చే పొలిటికల్ టూరిస్ట్ లతో కలిగే ప్రయోజనం శూన్యం. సమర్థవంతమైన పాలనను అందిస్తున్న మా ప్రభుత్వాన్ని బలపర్చాలని అన్నారు.

# ఉత్తమ్ వెర్సెస్ సైదిరెడ్డి

**సూర్యాపేట** హుజూర్ నగర్ లో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి కి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.ఇద్దరు నేతలు ఈ ఎన్నికలను పతిస్టాత్మకంగా తీసుకున్నారు. తమ ఎన్నికల నిర్వహణ చేసే వ్యక్తిని సైది రెడ్డి కిడ్నాప్ ప్రయత్నం చేశాడని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. అర్ధరాత్రి హుజుర్ నగర్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన కు దిగారు. పోలీసులు ఎమ్మెల్యే కు అనుకూలంగా ఉన్నారని ఉత్తమ్ ఆరోపించారు.
ఈసీ కి పిర్యాదు చేస్తానని వెల్లడిం చారు.అయితే, ఉత్తం టమి భయంతోనే.. ఉత్తమ్ కొత్త డ్రామాకు తెర తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. ఆ సమయములో.. తాను మఠంపల్లి ఎన్నికల ప్రచారంలో ఉన్నా. ప్రతీ ఎన్నికల్లో.. అధికారులను ఈసీ కి పిర్యాదు చేస్తానంటూ భయపెట్టడనీ ఉత్తమ్ కు అలవాటే సైదిరెడ్డి ఆరోపించారు.

# విషాహారంతో విద్యార్థులకు అస్వస్థత

**మదనపల్లి** అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం టేకుల పాలెం ప్రాథమిక పాఠశాలలో బల్లిపడిన మధ్యాహ్న భోజనం తిని 64 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయా?యారు. ప్రయివేట్ వాహనాల్లో పిల్లలను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చిన్నారులకు వైద్యం అందించడంలో డాక్టరల్ఉ నిర్లక్ష్యం వహిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. అర కోరా సిబ్బందితో అంది అందని వైద్యం చేస్తున్నారని తల్లిదండ్రులు ల మండిపడ్డారు.

# ఉడా కాలనీలో దొంగలు బీభత్సం

**పెందుర్తి** పెందుర్తి మండలం జీవీఎంసీ 97 వార్డు చిన్న ముషిడివాడ ఉడా కాలనీ ఒక ఇంటిలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి కిటికీ గ్రిల్స్ ను కటర్లతో కట్ చేసి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు, బీరువాలో ఉన్న 50 వేల రూపాయలు నగదు కొంత వెండి సామాన్లు డాక్యుమెంట్స్ తో పాటు టీవీ గ్యాస్ సిలిండర్స్ ఇన్వర్టర్ సీలింగ్ ఫ్యాన్లు సైతం ఎత్తుకుపోయారు.. క్లూస్ టీమ్స్ కి ఎలాంటి ఆధారాలు దొరకకుండా దొంగలు ఇల్లు మొత్తం కారంపొడి జల్లారు. క్రైమ్ సీఐ బి వి జి రాజు, క్లూస్ టీం సంఘటన స్థలాన్ని చేరుకున్న వివరాలు సేకరిస్తున్నారు.

# జగన్ రెడ్డి హయాంలో సామాన్యులు, రైతులు బతికే పరిస్థితులు లేదు

కృష్ణా జలాల పునఃపంపిణీ, కరవు తీవ్రతపై విజయవాడలోని ధర్నా చౌక్ లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నుంచి చేపట్టిన 30 గంటల నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, జగన్ రెడ్డి హయాంలో సామాన్యులు, రైతులు బతికే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో కరవు తాండవిస్తోందని, కృష్ణా జలాల పునః పంపిణీకి సంబంధించి కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ జారీ రద్దు చేయాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తోందని శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 444 మండలాల్లో పంటలు ఎండి పోయాయని ఈ విషయాన్ని తాము ప్రభుత్వ దృష్టికి వెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇంత జరుగుతున్నా జగన్‌లో చలనం లేకుండా పోయిందన్నారు. ఆరుగాలం పండించే రైతుల పట్ల ఇంత దయనీయంగా వ్యవహరిస్తుంటే ఎలా అని మండిపడ్డారు. ఇవాళ ప్రతిపక్షాలు నెత్తి నోరు బాదుకున్నా పట్టించు కోవడంలేదని శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో సిపిఐ జాతీయ నేత నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, మాజీ మంత్రులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, శాసనమండలి సభ్యులు అశోక్ బాబు, కృష్ణా జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కుర్రా నరేంద్ర, బొంతు శివసాంబి రెడ్డి, కోనేరు నాని, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, కార్యదర్శులు వేములపల్లి శ్రీనివాసరావు, కొండేటి ఏడుకొండలు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, గుంటూరు జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ రైతు విభాగం నేతలు, రైతు సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులతో అద్భుతమైన విజయాన్ని అందుకోవాలి

- కాలేరుకు ఆశీర్వచననం చేసినఅయ్యప్ప గురుస్వాములు



**హైదరాబాద్** ;స్వామి అయ్యప్ప ఆశీస్సులతో కాలేరు వెంకటేష్ గురు స్వామి అద్భుతమైన విజయాన్ని అందుకోవాలని అంబర్పేట అయ్యప్ప భక్త సమాజం ఆశీర్వాదం అందజేసింది బుదవారం బీఆర్ఎస్ అభ్యర్థికాలేరు వెంకటేష్ అంబర్ పేట స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికి ఆయురారోగ్యాలతో ప్రసాదించమని కోరుకున్నారు. అనంతరం అక్కడి గురుస్వాములు కాలేరు వెంకటేష్ కు ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా విజయ కుమార్ స్వామి రచించి, గానం చేసిన శ్రీ అయ్యప్ప భక్తి గీతాల సీడీ " ఎవరికైన దవురుకునా ఈ భాగ్యము" ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.

# బర్రెలక్కపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి

- లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు

**హైదరాబాద్ :** ;కొల్హాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి అయిన బర్రెలక్క అలియాస్ శిరీష సారథ్యంలో సాగుతున్న ఎన్నికల ప్రచారంలో ఉండగా తన సోదరుడిపై విచక్షణా రహితంగా చేసిన దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి గానే పరిగణించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాసు అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా ఎంతటి వారైనా గాయ పరిచిన వారిని వెంటనే అదుపులోనికి తీసుకొని చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు, జిల్లా పోలీసు అధికారులు స్పందించి వెంటనే బర్రెలక్కకు రక్షణ సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులకే కాకుండా బరిలో నిలిచిన అభ్యర్థులు అందరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని ఆయన గుర్తు చేశారు. రాజకీయ ప్రముఖులు రాజకీయాలకు అతీతంగా జరిగిన దాడిని ఖండించాలని రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలను తుమ్మనపల్లి కోరారు.

# రైతు బీమా తరహాలోని చేనేత భీమా...

- ప్రపంచంలోనే అందించిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్
- 45 సంవత్సరాలకే పెన్షన్ వర్తించేటట్లు ప్రభుత్వం ఆలోచన చేయాలి
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు తట్టే మహేష్

**జోగులాంబ గద్వాల :** గతంలో గత ప్రభుత్వాలు గత పాలకులు ఏమాత్రం కూడా చేనేత కార్మికులను స్థితిగతుల గురించి బతుకు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు కేవలం వారిని ఎన్నికల సమయంలో ఓటు వేసి యంత్రాలకు మాత్రమే ఉపయోగించుకున్నారని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అధ్యక్షుడు తట్టే మహేష్ అన్నారు.

రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే సీఎం కేసీఆర్ గారు చేనేత కార్మికుల సిద్దిపేట జిల్లా గురించి తెలుసుకొని వారికి అండగా నిలవడం జరిగింది. అదేవిధంగా మంత్రి కేటీఆర్ చేనేత కార్మికుల శాఖ మంత్రి కావడంతో చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పిస్తూ వారికి ప్రతి ఒక్కరు జిఓ ట్యాగ్ను ఏర్పాటు చేసుకునే విధంగా ప్రభుత్వం నుండి వారికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలను చేనేత కార్మికుల కావలసిన ముడి సరుకులను అందించడం జరుగుతుంది. కాల్ చేనేత కార్మికులను కలను ప్రోత్సహిస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా వివిధ రకాల డిజైన్లతో చేనేత కార్మికుల చీరలను తయారు చేయించి రాష్ట్రంలోని ఆడపడుచులకు పంపిణీ చేశారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు జీఎస్టీ రూపంలో దోపిడీ చేయడం జరుగుతుందని తెలిపారు. గద్వాలలో చేనేత కార్మికుల చీరలు ఎంతో ప్రసిద్ధి చెందిన గద్వాల చీరలు అంటే ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన గద్వాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినది చేనేత కార్మికుల చీరలు వివిధ ప్రాంతాల నుండి గద్వాల కొచ్చి చీరలు కొంటారు ఈ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ జియో టాగ్ ను తీసుకోవాలి గతంలో తక్కువ జియో బ్యాగులు ఉండేది ఇప్పుడు మూడు నాలుగు వేల మంది జిఓ ట్యాగులను పొందడం జరిగింది ప్రతి ఒక్కరికి జియో బ్యాగున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి త్రిప్ పండును అందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది.
ప్రభుత్వం నుండి చేనేత కార్మికులకు కొత్తగా మిషిన్లు ప్రస్తుత ఆధునికరమైన పరిస్థితిలకు అనుకూలంగా మిషన్ రావడం జరిగింది త్వరలోనే వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అంది చాలని కోరారు.రైతులకు రైతు బీమా ఏ విధంగా ప్రభుత్వం అందిస్తుందో అదేవిధంగా చేనేత కార్మికులు అనుకోని సంఘటనలో చేనేత కార్మికులు మరణిస్తే ఆ కుటుంబానికి అండగా నిలచడానికి సీఎం కేసీఆర్ గారు దూర దృష్టితో ఆలోచించి చేనేత బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఐదు లక్షల రూపాయలు చేనేత కార్మికుల కుటుంబానికి అందిస్తున్న ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని గర్వంగా ఉందన్నారు. గద్వాల చేనేత పార్కులను కేంద్ర ప్రభుత్వం కేవలం చేనేత కార్మికులు అక్కడ మగ్గాలు మేసి రంగులు వేసి ఇంటికి వచ్చి విధంగా షరతులు వర్తించే విధంగా ప్రక్రియ ఏర్పాటు చేయడం దీనివల్ల ఇబ్బంది రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ల జరిగింది. ప్రభుత్వం స్థానికులంగా స్పందించి చేనేత పార్క్ ను కూడా త్వరలో పక్కనే మగ్గాలు పైన ఇల్లును ఏర్పాటు చేసి అన్ని విధాలుగా అన్ని సౌకర్యాలతో అన్ని విధాలుగా అండగా నిలవాలని ఆయనకు కొనియాడారు.భవిష్యత్తులో చేనేత కార్మికులకు అన్ని విధాల తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని తట్టే మహేష్ డిమాండ్ చేశారు

## సత్యసాయి వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి

అమరావతి (ప్రశ్న న్యూస్) పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీసత్యసాయి 98వ జయంతి వేడుకలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బెంగళూరు నుంచి వాయుసేన విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి మధ్యాహ్నం 2.35 గంటలకు చేరుకున్న ద్రౌపది ముర్ముకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ్, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన ఆమె ప్రశాంతి నిలయానికి చేరుకుని.. సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అక్కడ నుంచి సాయిహీరా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌కు రాష్ట్రపతి చేరుకున్నారు. అక్కడ జరిగిన సత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ 42వ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14 మందికి డాక్టరేట్లు, 21 మందికి విద్యార్థులకు బంగారు పతకాలను అందజేశారు. స్నాతకోత్సవంలో ప్రసంగించారు. క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అవసరమని, ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు ముర్ము సూచించారు. ఆధ్యాత్మిక చింతనతో సమాజసేవ చేయాలని ఆమె అన్నారు. సత్యసాయి బాబా సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని, విద్య, వైద్యం, తాగునీరు, ఆధ్యాత్మికత విస్తరణకు బాబా ఎంతగానో కృషి చేశారని రాష్ట్రపతి కొనియాడారు. పుట్టపర్తిలో దాదాపు రెండు గంటల పాటు రాష్ట్రపతి పర్యటన కొనసాగింది. స్నాతకోత్సవం పూర్తయిన తర్వాత సాయంత్రం 4.20 గంటలకు రోడ్డు మార్గాన సత్యసాయి విమానాశ్రయానికి బయలుదేరారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీ బయలుదేరారు. అంతకు ముందుకు తన సొంత రాష్ట్రం ఒడిశాలోని పలు కార్యక్రమాల్లో ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 1.05 గంటలకు బయలుదేరి 2.35 గంటలకు పుట్టపర్తికి చేరుకున్నారు.

## ఇకపై తెలంగాణలోనూ తిరుగుతా

**వరంగల్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రాను గుండెల్లో పెట్టుకొని చూసుకున్నట్టు తెలంగాణను కూడా గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. 'జనసేన పార్టీ ఆవిర్భవించిందే తెలంగాణ గడ్డ మీద అలాంటి తెలంగాణకు అండగా ఉంటా' అని ఆయన అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావుకు మద్దతుగా బుధవారం (నవంబర్ 22) హన్మకొండలోని హంటర్ రోడ్‌లో సి.ఎస్.ఆర్. గార్డెన్స్ వద్ద నిర్వహించిన విజయ సంకల్ప సభలో పవన్ కళ్యాణ్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ అంతటా తాను తిరగలేనని, తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అవినీతి రహిత తెలంగాణ కావాలని పవన్ కళ్యాణ్ అన్నారు. '2009లో ప్రజా యుద్ధనౌక, నా అన్న గద్దర్ గారితో మాట్లాడినప్పుడు మేం కోరుకున్నది ఒక్కటే సామాజిక తెలంగాణ, అవినీతి రహిత తెలంగాణ. బీసీలు ముఖ్యమంత్రిగా కావాలని ఆ రోజు ఎదురుచూశాం. కానీ, అది సాధ్యం కాలేదు. దేశంలో ఈ రోజు 31 మంది బీసీలు ముఖ్యమంత్రిగా ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ' అని పవన్ కళ్యాణ్ అన్నారు. 'తెలంగాణ ఇచ్చిన స్ఫూర్తితోనే పదేళ్లుగా పార్టీని నడుపుతున్నా. బలిదానాలపై ఏర్పడిన రాష్ట్రం అవినీతిమయం కావడం బాధ కలిగించింది. ఆంధ్రా నాకు జన్మనిస్తే తెలంగాణ పునర్జన్మ ఇచ్చింది. నాడు తెలంగాణకు మద్దతు ఇచ్చిన వారిలో నేనూ ఒకడిని' అని పవన్ కళ్యాణ్ అన్నారు.

### వచ్చే ఏడాది నుంచి తెలంగాణలోనూ తిరుగుతా..

'తెలంగాణ నాకు ఎంతో బాలాన్ని ఇచ్చింది. అదే స్ఫూర్తితో ఏపీలో రౌడీలతో పోరాడుతున్నా. నా పోరాటానికి తెలంగాణ యువత అండగా ఉంటోంది. ఆంధ్రాలో ఎలా తిరుగుతున్నానో తెలంగాణలో కూడా అలాగే తిరుగుతాను. ఏ మార్పు కోసమైతే, తెలంగాణ బిడ్డలు చనిపోయారో అది సాధిస్తా. మీకు ఏ సమస్యలున్నా నేనొస్తాను. వచ్చే ఏడాది నుంచి తెలంగాణలోనూ పర్యటిస్తా' అని పవన్ కళ్యాణ్ అన్నారు. 'పదేళ్లలో నేను తెలంగాణపై ఏ రోజూ మాట్లాడలేదు. కానీ, ఇకపై తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం మాట్లాడతాను. ప్రధాని మోదీ పట్ల నాకు ఎంతో గౌరవం ఉంది. ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారికి ఒక్క అవకాశం ఇచ్చి చూడండి. అభివృద్ధిలో నియోజకవర్గ రూపురేఖల్ని మారుస్తారన్న నమ్మకం నాకుంది. కమలం గుర్తుకు ఓటు వేసి.. రావు పద్మ, ఎర్రబెల్లి ప్రదీప్ రావును గెలిపించండి' అని ఓటర్లకు పవన్ కళ్యాణ్ విజ్ఞప్తి చేశారు. జనసైనికులంతా ఏకపక్షంగా భారతీయ జనతా పార్టీ గెలుపొందడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. 'ప్రదీప్ రావు గారు వ్యక్తిగతంగా కూడా చాలా సౌమ్యుడు. అవినీతికి దూరంగా.. వివాద రహితుడిగా పేరుంది. 2009 అసెంబ్లీ ఎన్నికల సందర్భం నుంచి వారిని చూస్తున్నా. ప్రజల్లో వారికి మంచి ఆదరణ ఉంది. తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ఉన్నారు. నియోజకవర్గంలోని సమస్యలపై ఇంత అవగాహన ఉన్న నాయకుడిని గెలిపించుకుంటే అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రజల మనిషిగా ప్రదీప్ రావుకు పేరుంది. సామాన్య ప్రజలు వారిని కుటుంబసభ్యుడిగా భావిస్తారని తెలుసుకున్నాను' అని పవన్ కళ్యాణ్ అన్నారు. పవన్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## జగన్ బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ తేదీ ఖరారు

సవాలు చేశారు.

### గత విచారణలో నోటీసులు జారీ

గత విచారణలో ఏపీ సీఎం జగన్ కేసులో విచారణ ఎందుకు ఆలస్యం అవుతుందో చెప్పాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు నోటీసులు జారీ చేసింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను హైదరాబాద్ నుంచి మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని ఎంపీ రఘురామ కృష్ణంరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. రఘురామ వేసిన బదిలీ పిటిషన్ ను ఎందుకు విచారించకూడదో చెప్పాలని ధర్మాసనం పేర్కొంది. ఈ క్రమంలో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. విచారణ సందర్భంగా సీఎం జగన్, ఎంపీ విజయసాయిరెడ్డి సహా ప్రతివాదులుగా ఉన్న అరబిందో, హెటిరో గ్రూప్, ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్, ఎం.శ్రీనివాసరెడ్డి, కె.నిత్యానంద రెడ్డి, పి.శరత్ చంద్రారెడ్డి, బీపీ ఆచార్య, యద్దనపూడి విజయలక్ష్మి, పీఎస్ చంద్రమౌళి, జగతి పబ్లికేషన్స్, జనని ఇన్ ఫ్రాస్ట్రక్చర్స్ సంస్థలకు నోటీసులిచ్చింది.

### నత్తనడకన విచారణ

సీఎం జగన్ అక్రమాస్తుల కేసు విచారణ పదేళ్లుగా నత్తనడకన సాగుతోందని, అందుకే మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ ఇటీవల ఎంపీ రఘురామ కృష్ణంరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 'సీబీఐ నమోదు చేసిన 11 కేసులు ఇప్పటివరకూ 3,041 సార్లు వాయిదా పడ్డాయి. వీటి విచారణ త్వరగా జరిపి నిందితులను శిక్షించాలన్న ఉద్దేశం సీబీఐలో కనిపించట్లేదు. ప్రధాన నిందితుడు జగన్ కు ఇష్టానుసారంగా వాయిదాలు కోరే స్వేచ్ఛనిచ్చారు. దీని వల్ల కేసు విచారణకు అంతు లేకుండా పోతుంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే కేసు విచారణ ప్రారంభమయ్యే స్థితి కనిపించడం లేదు. అందువల్ల సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి. ఈ కేసుల విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలి.' అని రఘురామ పిటిషన్ లో పేర్కొన్నారు. నిజానికి వైసీపీ ఎంపీ అయిన రఘురామ కృష్ణంరాజు ఆ పార్టీకి రెబల్ గా మారారు. సీఎం జగన్, ఏపీ ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న కారణంతో ఆయన్న ఓసారి ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ క్రమంలో రఘురామ ప్రభుత్వానికి పూర్తి స్థాయిలో వ్యతిరేకమయ్యారు. ఆయనపై అనర్హత వేటు వేయించడానికి వైసీపీ అధినేత జగన్ చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఆయన పార్టీ ఫిరాయించలేదు. ఈ కారణంగా వేటు పడలేదు. అదే సమయంలో ఆయనపై సస్పెన్షన్ వేటు కూడా వేయలేదు. దీంతో అధికారికంగా వైసీపీ ఎంపీగానే కొనసాగుతున్నారు.

### గతంలోనూ దిగువ కోర్టులో జగన్ బెయిల్ రద్దు చేయాలని పిటిషన్

సీఎం జగన్ పై గతంలోనూ ఎంపీ రఘురామ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు. గతంలో జగన్ బెయిల్ షరతులు ఉల్లంఘిస్తున్నారని బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అక్రమాస్తుల కేసులో నిందితులైన వారికి వివిధ పదవులు కట్టబెట్టడం, ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నారని ఇందుకు సాక్ష్యాలుగా కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్ ను సీబీఐ కోర్టు కొట్టేయడంతో హైకోర్టును ఆశ్రయించారు.

## రేవంత్‌ను ఓడిస్తే..
# పట్నంకు ప్రమోషన్

ఇవ్వండి. వాళ్ల మందు సీసాలకు మోసపోకండి. రేవంత్‌కు నీతి లేదు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండటం దురదృష్టకరం. నా మీద కామారెడ్డికి పోటీ వచ్చిండు. అక్కడా ఇక్కడా రేవంత్‌ను ఓడగొట్టాలి. ప్రజల మధ్యలో ఉండే నరేందర్ రెడ్డా ఎక్కడికో పోయే రేవంత్ కావాల్నా ఆలోచించుకోవాలి.

పట్నం నరేందర్ రెడ్డి పదవి పెరుగుతది. రేవంత్‌ను ఓడించి పట్నం నరేందర్‌ను గెలిపించండి. ఎన్ని వందల కోట్లు కావాలన్నా ఇస్తా. డబుల్ రోడ్లు, పరిశ్రమలు, ఉద్యోగాలు అడిగాడు. అన్నీ ఇస్తాం. నేనే వచ్చే ఇక్కడ అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తా. పాలమూరు రంగారెడ్డి నీరు కూడా వస్తది. కేటీఆర్ దత్తత తర్వాత నరేందర్ రెడ్డి ఇక్కడ అభివృద్ధి చేశాడు. మరోసారి నరేందర్‌ను ఆశీర్వదించండి.' అని కేసీఆర్ అన్నారు.

## 430 కోట్లతో విశాఖలో జగన్ ఇల్లు

**విశాఖపట్నం** 430 కోట్లు పెట్టి పేద సీఎం జగన్ విశాఖలో ఇల్లు కడుతున్నారని టీడీపీ తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు అనిత పేర్కొన్నారు.అనేక చోట్ల జగన్‌కు ప్యాలెస్‌లు ఉన్నాయన్నారు. మీ బిడ్డకు పత్రికలు, టీవీలు, సోషల్ మీడియా లేదని ప్రతి మీటింగ్‌లో జగన్ అబద్ధాలు చెబుతున్నారన్నారు. సాక్షి ఛానల్, పేపర్ ఎవరివని అనిత ప్రశ్నించారు. సాక్షి మీడియాకు జగన్ సతీమణి భారతి చైర్మన్ కాదా..? అని ప్రశ్నించారు.పేపర్‌పై వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫోటో ఎందుకు ముద్రిస్తున్నారని నిలదీశారు. భారతి తన సతీమణి కాదని జగన్ చెప్పినా ఆశ్చర్యపోనవసరం లేదని అనిత అన్నారు.

## బండారును వదిలేది లేదు

**తిరుపతి** తెలుగుదేశం పార్టీ నేత, మాజీమంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మంత్రి ఆర్‌కే రోజాపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో బండారు సత్యనారాయణ మూర్తి అరెస్టైయ్యారు. ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్న సంగతి తెలిసిందే. మంత్రి ఆర్‌కే రోజా సైతం బండారు సత్యనారాయణ మూర్తిని వదిలేది లేదు అని హెచ్చరిస్తున్నారు. పరువు నష్టం దావా వేయడంతో పాటు అవసరమైతే సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించి తానేంటో చూపిస్తానని శపథం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి ఆర్‌కే రోజా తాను అన్నట్లుగానే టీడీపీ నేత బండారు సత్యనారాయణమూర్తికి చుక్కలు చూపించేందుకు రెడీ అవుతున్నారు. తనపై తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఏపీ మంత్రి రోజా నగరి కోర్టులో పరువునష్టం కేసు పెట్టారు. మంత్రి ఆర్‌కే రోజా తన న్యాయవాదులతో కలిసి నగరి కోర్టులో ఫిర్యాదు చేశారు.మహిళలను ఏమైనా అనొచ్చు అనుకునే బండారు సత్యనారాయణ మూర్తిలాంటి మగవాడికి బుద్ధి చెప్పాలని తాను నిర్ణయించుకున్నట్లు మంత్రి ఆర్‌కే రోజా తెలిపారు. తనలాంటి ఒక మంత్రిని, ఒక ప్రముఖ నటిని అయిన తనను ఎదుర్కొనలేక వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా తనను ఎదుర్కొనలేక పిచ్చిపిచ్చిగా వాగుతున్న బండారు సత్యనారాయణ, భాను ప్రకాశ్, ఓ మీడియా ప్రతినిధిలను వదిలిపెట్టేలది లేదని మంత్రి ఆర్‌కే రోజా హెచ్చరించారు. గతంలోనే వీళ్లందరినీ హెచ్చరించానని అందులో భాగంగానే నగరి కోర్టులో పరువు నష్టం దావా కేసు పెట్టినట్లు వెల్లడించారు.

## సీఎం జగన్‌పై పిర్యాదు

**పులివెందుల** భారత చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్రయాదవ్ సీఎం జగన్‌పై కడప జిల్లా పులివెందులలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జగన్ అవినీతిపై విచారణ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. . అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ కార్యకర్త మొదలుకుని ముఖ్యమంత్రి జగన్ వరకు అంతా కలిసి రాష్ట్రాన్ని దోచుకుంటున్నారన్నారు. పులివెందుల వాసి సీఎం జగన్.. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే దోచుకోవడం మొదలుపెట్టారని ఆరోపించారు.మద్యం ద్వారా 50 వేల కోట్లు, గ్రానైట్‌లో 30 వేల కోట్లు, ఇసుక ద్వారా 12 వేల కోట్లు, పారిశ్రామిక, చుక్కల భూముల ద్వారా 20 వేల కోట్లు, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా 9 వేల కోట్లు, ఎర్రచందనం ద్వారా 15 వేల కోట్లు, విద్యుత్ ఒప్పందాలు, కొనుగోళ్లతో రూ.10 వేల కోట్లు దోచుకున్నారు. పోర్టులు, అమూల్, బైజూస్ నుంచి కమిషన్లు, సినిమా, ఇతర పరిశ్రమల నుంచి వాటాలు.. ఇలా రూ.1.65 లక్షల కోట్లు వెనకేశారని ధ్వజమెత్తారు.

## బిటెక్ రవిని పోలీసులు బెదిరించారు

**కడప** టీడీపీ ఇంఛార్జ్ బీటెక్ రవిని అరెస్టు చేసిన విధానంపై కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేస్తామని బీజేపీ ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. కడప సెంట్రల్ జైల్లో బీటెక్ రవిని సీఎం రమేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "ఈనెల 14న బీటెక్ రవిని కిడ్నాప్ చేసి పోలీసులు చంపేయాలనుకున్నారు. పేరుకు యువగళం పాదయాత్ర కేసుగా చూపించారు. కడప నగర శివార్లలో వాహనంలో నుంచి దింపి పోలీసు వాహనంలో మూడు గంటల పాటు తిప్పారు. ఆ తర్వాత పాడుబడ్డ భవనంలోకి తీసుకెళ్లి నిజం చెప్పకపోతే చంపేస్తామని బీటెక్ రవిని బెదిరించారు. బ్రతికి ఉంటే కదా నువ్వు పులివెందులలో పోటీ చేసేది. పులివెందులలో అంత పెద్ద ఆఫీస్ ఎందుకు పెట్టావు?, సునీతమ్మ, లూథ్రాలు ఏమైనా చేస్తామని చెప్పారా? అంటూ బీటెక్ రవిని పోలీసులు బెదిరించారు." అని ఆరోపించారు.

## ఛలానా కుంభకోణంలో ప్రధాన నిందితుడు అరెస్టు

**గుంటూరు** పోలీసు శాఖలో 36.58 కోట్ల రూపాయల ఈ-చలానా కుంభకోణం కేసులో ఎ-1 అవినాష్ కొమ్మిరెడ్డిని అరెస్టు చేసినట్టు గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు తెలిపారు. అవినాష్ అమెజాన్ క్లౌడ్ సర్వీసెస్ కొనుగోలు చేసి, వాటిని వేరే కంపెనీలకు ఇచ్చి వాటి ద్వారా డబ్బులు మళ్లించారని వెల్లడించారు. నిందితులకు సంబంధించిన మొత్తం 16 ఆస్తులను జప్తు చేశామని, వాటి విలువ 13 కోట్ల రూపాయలు ఉంటుందని వివరించారు. దారి మళ్లించిన డబ్బుతో ఒంగోలు, హైదరాబాద్ లాంటి చోట్ల స్థలాలు కొనుగోలు చేశారని, బ్యాంకులో ఎఫ్‌డీలు చేసినట్టు చెప్పారు. కుంభకోణానికి సంబంధించి సమగ్ర విచారణకు అంతర్గత కమిటీ వేసినట్టు పాలరాజు స్పష్టం చేశారు.ఈ-చలానా కుంభకోణం కేసులో ఎ-2గా ఉన్న రాజశేఖర్‌ను ఇప్పటికే అరెస్టు చేశామని గుంటూరు రేంజ్ ఐజీ పాలరాజు అన్నారు. ప్రధాన నిందితుడు అవినాష్ కొమ్మిరెడ్డి కోసం ప్రత్యేక బృందాలు 3 రాష్ట్రాల్లో గాలించి అరెస్టు చేశాయని ఆయన తెలిపారు.

## ప్రజల డాటా చోరి చేస్తున్నారు

**పాలకొల్లు** భవిష్యత్ గ్యారెంటీపై జగన్ రెడ్డి , ఆయన గుమాస్తా సజ్జల అవాకులు, చెవాకులు పేలుతున్నారని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగ ఓట్ల నమోదు ఐప్యాక్, తాడేపల్లి ప్యాలెస్ కుట్రే అని ఆరోపించారు. ఫీల్డ్ ఆపరేటింగ్ ఏజెన్సీ ద్వారా వాలంటీర్ల నుంచి ప్రజల వ్యక్తిగత వివరాలు చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారన్నారు. ఈ సమాచారం అంతా రామ్ ఇన్ఫోటెక్‌కు పంపిస్తున్నారని.. దీని కోసం 270 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. ప్రజల డేటా వైసీపీ చోరీ చేస్తూ టీడీపీపై ఆరోపణలు చేయటం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందించే సంక్షేమం గురించి ప్రజలు చెప్తుంటే వైసీపీకి భయమెందుకని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

## శ్రీకాళహస్తిలో శాస్త్ర యుక్తంగా శివలింగార్చన దీపోత్సవం

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా శ్రీ మేధా గురుదక్షిణామూర్తి వద్ద కార్తిక మాసాన్ని పురస్కరించుకుని శివలింగార్చన దీపోత్సవాన్ని శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థానం ఈవో కేవస్ రామారావు ఆధ్వర్యంలో శివలింగాకృతిలోని కార్తీక దీపాలను దాతలు యాక్ట్ సీఈవో మల్లాడి బాలసుబ్రమణ్యం మరియు వారి కుటుంబ సభ్యులు దీపాలు ను వేదమంత్రోచ్చారణల నడుమ వెలిగించారు.

## డిఎంహెచ్వో ముందు విపక్షాల అందోళన

**అనంతపురం** అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా ఉన్న దంపతులు వారి ఇంట్లో మైనర్ బాలిక ను పని మనిషిగా పెట్టుకోవడమే కాకుండా.. ఆ బాలికను విచక్షణా రహితంగా గాయాలు అయ్యేలా హింసించడం దారుణమని విపక్ష పార్టీల నాయకులు మండిపడ్డారు. అనంతపురంలో టీడీపీ, జనసేన, కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు డీఎంహెచఓ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అదే సమయంలో కార్యాలయానికి వచ్చిన డీఎంహెచఓను ఆందోళనకారులు అడ్డుకున్నారు.

బాలికకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆమెతో పాటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత బాలికను చూసేందుకు వెళుతున్న నాయకులు, తెలుగు మహిళలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో పోలీసులు, ఆందోళనకారుల మధ్య వాగ్వాదం జరి గింది. అనంతరం బాలికకు చికిత్స అందించిన డాక్టర్‌ను బయటకు పిలిపించి బాలిక ఆరోగ్య పరిస్థితిపై ఆందోళనకారులకు ఆరా తీశారు. బాధితురాలికి న్యాయం అందించాల్సిన న్యాయవాది వృత్తిలో ఉంటూ మైనర్ బాలికను చీకటి గదిలో అసభ్యంగా ప్రవర్తించడం హేయమ న్నారు. బాధితురాలికి మెరుగైన వైద్య పరీక్షలు అందించడంతోపాటు సంఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## విశాఖ చేరుకున్న భారత్, ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు

**విశాఖపట్నం** టీ 20 సిరీస్ లో భాగంగా భారత్-ఆస్ట్రేలి యా క్రికెట్ జట్లు విశాఖకు చేరుకున్నాయి. రేపు జరిగిన మ్యాచ్ కు రెండు టీంలు టీ 20ల్లో తలపడనున్నాయి. విశాఖకు చేరుకున్న భారత టీం ఆటగాళ్లు పీఎం పాలెం స్టేడియంలో నెట్ ప్రాక్టీస్ చేశారు.వన్డే ప్రపంచకప్లో ఆస్ట్రేలియాతో ఆడిన పైనల్ మ్యాచ్లో భారత్ కాస్తా తడబడింది.ఆ తర్వాత జరుగుతున్న టీ20 సిరీస్ ప్రారంభంపై ప్రతీ ఒక్కరూ ఆశక్తితో ఎదురు చూస్తున్నా రు.దీంతో టీ20 సిరీస్ లో భారత్ పట్టు సాదించేలా ఆట గాళ్లు కసరత్తును ముమ్మరం చేశారు.క్రికెట్ స్టేడి యంకు చేరుకున్న క్రీడాకారులను చూసేందుకు అభి మానులు భారీగా తరలిరావడంతో స్టేడియం వద్ద సందడి వాతావరణం నెలకొంది..

## మత్స్యకార ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలి

**నరసాపురం** తీరప్రాంత మత్స్యకారులు మత్స్య సంపద అమ్మకాలు జరుపుకునుటకు అధునాతన మైన పిష్ మార్కెట్ ను బుధవారం నరసాపురం పట్టణం 11వ వార్డులో 1 కోటి 50 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన 40 షాపుల ఫిష్ మార్కెట్టును సముదాయామును ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి. ప్రసాదరాజు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తో కలసి రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్య కారులు వ్యాపార అభివృద్ధికి ఫిష్ మార్కెట్ ఎంతో ఉపయోగ పడుతుందని, మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాజా, నాణ్యమైన చేపలను అందించి వినియోగ దారుల మన్ననలు పొందాలని మంత్రి అన్నారు. అధునాతనమైన ఫిష్ మార్కెట్ నిర్మాణంకు ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి. ప్రసాదరాజు కృషి ఎంతో ఉందని రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి సీదిరి. అప్పలరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, రాష్ట్ర ప్రభుత్వ అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తిరుమాని నాగ రాజు, తహశీల్దారు యస్ యం ఫాజిల్,పురపాలక సంఘం కమిషనరు డా. కె వెంకటేశ్వర రావు, పురపాలక సంఘం చైర్పర్సన్ బర్రి వెంకటరమణ, ఏయంసి చైర్మన్ గుబ్బల రాధా కృష్ణ,పురపాలక సంఘం వైస్ చైర్పర్సన్ కామన నాగిని,రాష్ట్ర ప్రభుత్వ అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టరు బంధన పూర్ణచంద్రరావు,జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు అంద్రాజు చల్లా రావు, జడ్పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, బొక్కా రాధాకృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఎన్నికలకు పటిష్ట భద్రత

### - సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాల తరలింపు

**హైదరాబాద్** తెలంగాణలో పోలింగ్ కు సమయం దగ్గర పడుతుండటంతో ఎలక్షన్ కమిషన్ సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. 24గంటల పాటు సీసీటీవీ మానిటరింగ్ తో మూడంచెల భద్రత కల్పిస్తూ ఎక్కడా ఎలాంటి అసాంఘీక ఘటనలు జరగకుండా గట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేస్తోంది. మరో వారం రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుంది. దీంతో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీస్ శాఖ సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేస్తోంది ఎలక్షన్ కమిషన్. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించేలా చర్యలు చేపడుతోంది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు ఇప్పటికే కేంద్ర బలగాలను తరలించింది. రాష్ట్రవ్యాప్తంగా 35,356 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో 10 వేలకు పైగా సమస్యాత్మకంగా ఉన్నట్లు ప్రకటించింది. అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ఐదు అంచెల భద్రత ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది రాష్ట్రం వ్యాప్తంగా 33 జిల్లాలు, 119 అసెంబ్లీ సెగ్మెంట్లలో 8జిల్లాల పరిధిలో 600వందలకు పైగా పోలింగ్ కేంద్రాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నట్లు సమాచారం.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కొత్తగూడెం, ఆసిఫాబాద్, రామగుండం, ఆదిలాబాద్, మహబూబాబాద్, నిర్మల్ లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో సెంట్రల్ ఫోర్సెస్ ను ఇప్పటికే తరలించారు. భద్రాచలం, బెల్లంపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట, పినపాక, యెల్లెందు, ములుగు, భూపాలపల్లి, మంథని, చెన్నూరు, ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలకు సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఇండో టిబెటన్ బోర్డర్ బలగాలను రంగంలకి దించారు.తెలంగాణ వ్యాప్తంగా 250కి పైగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయగా అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో 166 చెక్ పోస్టులను ఏర్పాటు చేసారు.వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే అత్యంత సమస్యాత్మకంతో పాటు మావోయిస్టు ప్రభావిత పోలింగ్ స్టేషన్ల వద్ద క్విక్ రియాక్షన్ టీమ్స్ ను పెద్ద సంఖ్యలో రంగంలోకి దింపనున్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్లను ఆయా ప్రాంతాల్లో మోహరించనున్నారు.

## బద్వేలు ఆర్టీసీ డిపో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు




**బద్వేలు** కార్తీక మాసం సందర్భంగా బద్వేల్ డిపో నుండి ప్రముఖ శైవ క్షేత్రాలైన అరుణాచలం మహానంది ఓంకారం శ్రీశైలం కాశీనాయన సిద్దేశ్వరం భైరవకోన నారాయణ స్వామి మఠం నగ్రవాడ కు అలాగే కార్తీక పౌర్ణమి సందర్భంగా పెంచల కోన శ్రీకాళహస్తి కాణిపాకం గోల్డెన్ టెంపుల్ అరుణాచలం లింగ దర్శిని పం క్షేత్రాలు అయిన కాశీనాయన సిద్దేశ్వరం భైరవకోన నారాయణ స్వామి మఠం నగ్రవాడ పుణ్యక్షేత్రాలకు అలాగే ప్రతి సోమవారం లంకమల కు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని బద్వే లు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు ఈ అవకాశాన్ని బద్వేలు డిపో పరిధిలోని బద్వేలు పోరుమామిళ్ల కలస్పాడు కాశినాయన బికోడూరు గోపవరం మండల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు వివరాలకు బద్వేల్ ఆర్టీసీ డిపోలో అధికారులను సంప్రదించాలని కోరారు

## అంతరాష్ట్ర దొంగలు అరెస్టు




**చిత్తూరు** చిత్తూరులో దొంగతనానికి పాల్పడిన తమిళనాడు రాష్ట్రం, తిరుచ్చి కి చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యుల అరెస్టు పోలీసులు అరెష్టు చేశారు.వారి నుండి పదిహేడు లక్షల రూపాయల విలువ కలిగిన 440 గ్రాముల చోరీ చేసిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కారులో బంగారు వస్తువులను చోరీ చేశారని భాదితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెష్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## అంబర్‌పేట అభివృద్ధిపై కిషన్ రెడ్డితో చర్చకు సిద్ధం

**హైదరాబాద్** అంబర్పేట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేష్ స్వామి అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికి ఆయురారోగ్యాలతో ప్రసాదించమని కోరుకున్నారు. అనంతరం అక్కడి గురుస్వాములు కాలేరు వెంకటేష్ కి ఆశీర్వచననం చేశారు. అనంతరం ప్రచారంలో భాగంగా అంబర్ పేట డివిజన్ చెన్నారెడ్డి నగర్ ప్రేమ్ నగర్ లో కాలేరు వెంకటేష్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లు ఎక్కడకు వెళ్లిన పూల వర్షం కురిపిస్తూ మంగళ హారతులతో బ్రహ్మరథం పడుతున్నారని అభివృద్ధిని చూసి ఓటు వేస్తామని చెప్పారని ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్పేట్ అభివృద్ధిపై కిషన్ రెడ్డి చర్చకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. కాంగ్రెస్ కు అంబర్పేట్ లో డిపాజిట్ కూడా రాదని అన్నారు.

## హిట్టు కోసం నాగచైతన్య
# ఎదురుచూపు
### చందుమొండేటితో కొత్త చిత్రానికి ప్లాన్




అక్కినేని నాగ చైతన్య తదుపి ప్రాజెకక్టు నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. కస్టడీ సినిమా అనంతరం నాగ చైతన్య,సాయిపల్లవి జంటగా కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత చందు మొండేటి (ఇఅజీనిటనీనీ పనీనిటఐబితి) దర్శకత్వంలో గీతా ఆర్ట్స్2 బ్యానర్‌లో ఓ చిత్రాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే రేపు నాగా చైతన్య జన్మదినం సందర్భంగా నిర్మాతలు ఈ సినిమా టైటిల్‌ను రివీల్ చేశారు. సినిమాకు తండేల్ (ఉఅజీనిట।) అని పేరు పెట్టారు. సమయాన్ని, ప్రజల కోసం ఇబ్బందులకు వ్యతిరేఖంగా పోరడడానికి ఓ నాయకుడు పుట్టాడు అంటూ ట్యాగ్ లైన్‌ను జత చేశారు. ఇప్పుడు ఈ పోస్టు సోషల్ మీడియాలో బాగా వైరల్‌గా మారింది. గతకొంతకాలంగా అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఈ ఏడాది కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకురాగా అది ఆశించిన ఫలితాన్ని మాత్రం అందుకోలేకపోయింది. ఇక ప్రస్తుతం నాగ చైతన్య చందు మొండేటి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై దీన్ని నిర్మిస్తున్నారు. బతుకుతెరువు కోసం గుజరాత్‌లోని వీరవల్‌కు వెళ్లి సముద్రవేట చేస్తూ పాకిస్థాన్ కోస్టుగార్డులకు చిక్కిన మత్స్యకారుల ఇతివృత్తం ఆధారంగా ఔఅ23 సినిమా రానుంది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాకు సంబంధించి ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చింది.రేపు నాగ చైతన్య జన్మదినాన్ని పురస్కరించుకొని ఫస్టులుక్‌తో పాటు టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇక ఈ సినిమాకు 'తండేల్'(ఉఅజీనిట।) అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఇక ఈ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో పడవలో ఉండి శత్రువులతో పోరు చేస్తూన్నట్లు యాక్షన్ మోడ్‌లో కనిపించారు నాగ చైతన్య.

## ఆ అగ్రనటుడు నన్ను
# రూమ్‌కు రమ్మన్నాడు
### తమిళ బిగ్ బాస్ షోలో నటి విచిత్ర వెల్లడి



చిత్ర పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ అనే మాట మళ్ళీ వినిపిస్తోంది. తమిళ నటి విచిత్ర తమిళ బిగ్ బాస్ హౌస్ లో వుంది. ఆమె పరిశ్రమలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ ఒక తెలుగు అగ్ర నటుడు అతని రూమ్ కి రమ్మని చెప్పాడని, ఆమె తిరస్కరించడంతో ఆ సినిమా షూటింగ్ లో ఎటువంటి ప్రొబ్లెమ్స్ ఆమె ఎదుర్కొంది అనే విషయాలు ఇప్పుడు బయట పెట్టింది. ఆమె ఈ విషయాలని హౌస్ లో వున్న మిగతా సభ్యులతో పంచుకుంటూ ఈ సంఘటన 2001 లో జరిగిందని చెప్పింది. విచిత్ర 2001 లో ఒక సినిమా షూటింగ్ లో పాల్గొంది అని చెప్పింది. ఈ షూటింగ్ కేరళ దగ్గర అవుట్ డోర్ లో జరిగింది. త్రి స్టార్ హోటల్ ఇచ్చారని, షూటింగ్ అయినా తరువాత పార్టీ కి వెళితే, అప్పుడు ఆ సినిమాలో మెయిన్ హీరో కలిసాడని, అతను నేరుగా విచిత్ర దగ్గరకి వచ్చి 'రాత్రికి నా రూమ్ కి వచ్చేయి' అని చెప్పాడని విచిత్ర షాకింగ్ విషయం బయటపెట్టింది. అతను తన పేరు కూడా కనీసం అడగలేదు అని, నేరుగా ' చెప్పాడని చెప్పింది విచిత్ర. అయితే విచిత్ర అతని రూమ్ కి పోకుండా, నేరుగా తన రూమ్ కి వెళ్ళిపోయింది. ఆమె వెళ్లకపోవడంతో రోజూ ఆమెని ఆ అగ్ర నటుడు వేధించాడు అని కూడా విచిత్ర ఇంకో షాకింగ్ విషయం బయటపెట్టింది. అప్పుడే వివాహం కూడా చేసుకున్నాని, కానీ వివాహం అయ్యాక సినిమాలు మానేసాను అని అందరూ అనుకున్నారని, కానీ తనకి ఆ అగ్రనటుడు వలన జరిగిన ఆ సంఘటనతో సినిమాలు చెయ్యకూడదు అని నిర్ణయించుకున్నాను అని చెప్పింది విచిత్ర. చాలా సంవత్సరాల తరువాత విచిత్ర తమిళ బిగ్ బాస్ హౌస్ లోకి సభ్యురాలిగా వచ్చింది. హౌస్ లో జరిగిన ఒక చర్చలో భాగంగా విచిత్ర తనకి జరిగిన ఈ షాకింగ్ సంఘటనని బయట పెట్టింది. అప్పుడు ఆ హోటల్ మేనేజర్ తనని ఆదుకున్నాడని, తరువాత అతనే తనకి భర్త అయ్యాడని చెప్పుకొచ్చింది విచిత్ర. తెలుగు అగ్ర నటుడు తనని రూమ్ కి రమ్మన్న విషయం, తాను వెళ్లకపోవటంతో అతను రోజూ తాగి ఎలా వేధించాడు, మిగతా యూనిట్ సభ్యులు కూడా ఆ నటుడికి పత్తాసు పలికిన విషయం నడిగర్ సంఘం కి ఫిర్యాదు చేస్తే సంఘం అధ్యక్షుడు 'లైట్ తీసుకో' అని చెప్పాడన్న విషయం కూడా బయటపెట్టింది విచిత్ర. ఆ సంఘటన తరువాత తాను సినిమాలు చెయ్యకూడదు అని నిర్ణయించుకున్నట్టుగా చెప్పింది విచిత్ర.

# అల్లు అర్జు కుమార్తెతతో సరదాలు
### – పుట్టిన రోజు సందర్భంగా ఫన్నీ అల్లరి



టాలీవుడ్ ఐకాన్ స్టార్, నేషనల్ అవార్డు విన్నర్ అల్లు అర్జున్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయనకు సోషల్ మీడియాలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే బన్నీ సోషల్ మీడియాలో ఎంత ఫేమస్సో .. ఆయన గారాల పట్టి అల్లు అర్హకూడా అంతే ఫేమస్. ఇక నెట్టింట తండ్రీ కూతురు చేసే అల్లరి అంతా ఇంతా కాదు. వీరిద్దరికి సంబంధించిన వీడియోలను బన్నీ భార్య అల్లు స్నేహ రెడ్డితో పాటు.. అల్లు అర్జున్ అప్పుడప్పుడు తరచూ సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. ఇక అవి చూసిన బన్నీ ఫ్యాన్స్ తెగ ఖుషీ అవుతుంటారు.

ఇదిలా ఉంటే.. తాజాగా అల్లు అర్హ మంగళవారం తన 7వ పుట్టినరోజు జరుపుకుంది. ఈ సందర్భంగా తన గారాల పట్టికి బన్నీ ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు అర్హకు సంబంధించిన ఫొటోలతో పాటు ఒక జిఫ్ వీడియోను అల్లు అర్జున్ సోషల్ మీడియాలో పంచుకున్నాడు. ఈ పోస్ట్‌కు నా సంతోషాల సమూహం' అని క్యాప్షన్ ఇచ్చాడు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్లు అర్హకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.




## యానిమల్ చిత్ర ప్రమోషన్
# రణ్‌బీర్‌కు తెలుగు నేర్పిస్తున్న రష్మిక

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం యానిమల్ కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ ఫేం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్నాడు. యానిమల్ డిసెంబర్ 1న హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో యానిమల్ టీం ప్రమోషనల్ ఈవెంట్స్‌తో ఫుల్ బిజీగా మారిపోయింది. యానిమల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇండియన్ ఐడల్ స్పెషల్ ఎపిసోడ్ షూట్ కోసం ముంబైలో సందడి చేశారు హీరోహీరోయిన్లు. రణ్‌బీర్‌కపూర్ బ్లూ సూట్‌లో.. రష్మిక మందన్నా సంప్రదాయ చీరకట్టులో మెరిసిపోయారు. స్టూడియోలోకి వెళ్లేముందు రణ్‌బీర్‌కపూర్‌ను తెలుగులో మాట్లాడాలని అడిగాడు అక్కడే ఉన్న ఓ రిపోర్టర్. రణ్‌బీర్‌కపూర్ తెలుగులో అందరికీ నమస్కారం చెప్పాడు. ఆ తర్వాత మాట్లాడటానికి ఇబ్బంది పడితే.. పక్కనే ఉన్న రష్మిక సాయం చేసింది. నేను బాగున్నాను.. మీరు బాగున్నారా.. అంటూ రణ్‌బీర్‌కపూర్ కు చెప్పింది రష్మిక మందన్నా. మరోవైపు రణ్‌బీర్‌కపూర్‌కు కన్నడ కూడా నేర్పించింది రష్మిక. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన థర్డ్ సింగిల్ నాన్న నువ్ నా ప్రాణం లిరికల్ సాంగ్ తండ్రీకొడుకుల అనుబంధం నేపథ్యంలో ఎమోషనల్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రానికి హర్షవర్దన్ రామేశ్వర్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే లాంఛ్ చేసిన యానిమల్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు.

# ఆశించిన స్థాయిలో లేని మంగళవారం




చిత్ర దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహించిన సినిమా 'మంగళవారం' ఆశించిన స్థాయిలో లేదన్న విమర్శలు, పెదవి విరుపులు వస్తున్నాయి. పాయల్ రాజ్‌పుత్, అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి ఇతర ప్రధాన తారాగణం. ఏ క్రియేటివ్ వర్క్స్, ముద్ర మీడియా వర్క్స్ బ్యానర్లపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ నిర్మించారు. నవంబర్ 17న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదలైన ఈ చిత్రం మంచి స్పందనను రాబట్టుకుని.. విజయవంతంగా థియేటర్లలో ప్రదర్శింపబడుతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ సక్సెస్ టూర్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ ప్రముఖ హోటల్లో చిత్ర బృందం సందడి చేసింది.ఈ కార్యక్రమంలో హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్ మాట్లాడుతూ.. 'మంగళవారం చిత్రంలో నటించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఎంతో ఛాలెంజింగ్‌గా నేను నటించాను. డైరెక్టర్ ఈ కథ గురించి చెప్పినప్పుడు శైలజ పాత్రలో నటించడానికి ఆలోచించాను. నిజంగా ఇలాంటి పాత్ర చేయడానికి చాలా గట్స్ కావాలి. కథ విన్న తర్వాత ఈ పాత్ర చేయడానికి మొదట మా అమ్మ అనుమతి కోరా. ఆమె వెంటనే అనుమతి ఇచ్చారు. అమ్మ ఓకే అనగానే చాలా సంతోషంగా అనిపించింది. గ్రామీణ వాతావరణంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ మూవీ ఇది. మహిళా ప్రేక్షకుల నుండి విశేష స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ చిత్రాన్ని బోల్డ్ మూవీ అనుకుంటున్నారు. ఈ సినిమా చూస్తేగాని.. సినిమా యొక్క విలువ తెలుస్తుంది. ఈ చిత్రంలో అసభ్యకర సన్నివేశాలు ఏమీ లేవు. కుటుంబ సమేతంగా చూడదగిన చిత్రం. త్వరలో 'మంగళవారం 2' సెట్స్ మీదకి రానుందని తెలిపారు. ఆర్ఎక్స్ 100 తర్వాత అంతటి ఘనవిజయం ఈ చిత్రానికి లభించింది. ఇందులో ప్రతి సన్నివేశం ఒక ట్విస్ట్‌గానే ఉంటుంది. చివరి 40 నిమిషాలు ఉత్కంఠ కలిగించేలా చేస్తాయి. ప్రతి ఒక్కరికీ ఒళ్లు గగుర్పొడిచేలా సన్నివేశాలు ఉన్నాయి. పాయల్ రాజ్‌పుత్ ఈ చిత్రానికి మెయిన్ పిల్లర్‌లా నిలిచారు. ఈ సినిమాలో నటించిన ఆవిడ గట్స్‌కి హాట్సాఫ్ చెబుతున్నాను. ఈ చిత్రంలో నటించిన నటీనటులందరూ ఈ చిత్రానికి ప్రాణం పోశారు. లక్ష్మణ్ పాత్ర చాలా విభిన్నంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాల ప్రజలు ఈ చిత్రాన్ని ఆదరించడం చాలా సంతోషంగా ఉంది. ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు విజయోత్సవ యాత్రను చేపట్టాము. ప్రతి థియేటర్లో ప్రేక్షకులు నుండి వస్తున్న స్పందనను మరువలేము. 'మంగళవారం2' చిత్రాన్ని కూడా త్వరలోనే ప్రారంభిస్తాం' అని అన్నారు.

# సనత్ నగర్‌లో 200కోట్ల సంపద దోచిన దొర ఎవరు..?





- ఎస్సార్ నగర్ హౌసింగ్ బోర్డు స్థలంలో అవినీతి
- భూకబ్జాదారులకు మంత్రి సహకారం చేతులు మారిన 200 కోట్లు
- దొంగల చేతిలో తెలంగాణ, అభివృద్ధి ముసుగులో దోపిడీ
- పైకి కలరింగ్ లోపల కన్నింగ్ వేషాలు, కలర్ రీల్ లో కోట్లు దండుకున్న వైనం
- బీఆర్ఎస్ అభ్యర్థులపై తీవ్ర అసంతృప్తిలో తెలంగాణ ప్రజలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో తెలంగాణ రాష్ట్రం అవినీతిలో మొదటి స్థానంలో నిలిచిందని చెప్పకనే చెబుతున్నాయి కొన్ని సంఘటనలు. ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాల్సిన పాలకులు పందికొక్కులా లెక్కకు మించిన కోట్లు దోచుకుంటూ, దాచుకుంటూ తెలంగాణ సమాజ సంపదను కాజేస్తున్నారు.సనత్ నగర్ నియోజకవర్గంలో కబ్జాదారులతో చేతులు కలిపి ప్రభుత్వ భూమిని కాజేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.ఎస్సార్ నగర్ లోని బాపునగర్ కాలనీలో హౌసింగ్ బోర్డు బస్తి ముందు ఉన్న కమిటీ హాల్ ఎదురుగా ఉన్న భూమిని ఏంచక్కా కాజేసినట్లు స్థానికుల ఆరోపనలు వెల్లువెత్తాయి. కబ్జాకు గురైన భూమి సుమారు 400 గజాల పై చిలుకు ఉంటుందని స్థానిక బస్తీ వాసులు వివరించారు.ఈ భూమి హౌసింగ్ బోర్డ్ కు సంబంధించిందని సంబంధిత అధికారి మీడియాకు వివరించారు. తాజాగా ఈ భూమి నకిలీ పత్రాలు సృష్టించిన కబ్జాదారులు స్థానిక మంత్రి తలసాని అండదండలతో నిర్మాణ పనులు చేపట్టి అక్రమాలకు పాల్పడ్డారు.అక్రమాల విషయమై మంత్రి తలసాని దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన స్పందన కరువైందని,కబ్జాదారుల వైపే మంత్రి నిలిచారని అధికారులు ఆరోపనలు.అక్రమాలకు పాల్పడిన కబ్జాదారుల పైన చర్యలు తీసుకునేందుకు అధికారులువెనుకాడుతున్నారు. అందుకు కారణం స్థానిక మంత్రి ఈ తతంగం నడిపిస్తున్నారని సమాచారం. ఈ భూమి విషయమై మంత్రి తలసాని ఓ సమావేశంలో హౌసింగ్ బోర్డు కు చెందింది అని వివరించిన తర్వాత కూడా భూకబ్జాదారులు తెగింపు ఎక్కువైంది. సొసైటీ భూమిని వారు స్వాధీనం చేసుకొని నిర్మాణ కార్యక్రమాలు పూర్తి చేయడం ప్రత్యేకం,కాగా ఆ భూమిని ప్రజల కోసం,స్థానిక బస్తీ వాసుల కోసం వినియోగించి ఉంటే స్థానిక బస్తీ వాసులకు ఎంతగానో ఉపయోగపడేదని స్థానికులు చెప్తున్నారు.అధికార పార్టీకి చెందిన నేతలే ఇలా ప్రభుత్వ భూములను,హౌసింగ్ బోర్డ్ భూములను నేరుగా కబ్జాదారుల చేతుల్లో పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన రాజకీయ నాయకులే, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, భూకబ్జాదారులతో చేయి కలపడాన్ని తీవ్రంగా ఖండించారు.కేవలం డబ్బుల కోసమే ఇదంతా జరిగిందా.? ఈ వ్యవహారం వెనుక సుమారు 200 కోట్ల రూపాయలు ముడుపులు చేతులు మారినట్లు స్థానిక బస్తివాసులు, ప్రతిపక్షాలు ఆరోపించారు.కాగా సదరు మంత్రికి ఇంత పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టాయని, అందుకే తనకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు చెప్పుకుంటున్నారు. సాక్షాత్తు మంత్రి అండదండలతోనే అక్రమార్కులు నకిలీ ధృవపత్రాలను సృష్టించి, అటు సిసిఎల్, ఇటు ప్రజలను మోసం చేశారని వినికిడి. పేదల కోసం డబల్ బెడ్ రూములు నిర్మించాము మంచినీళ్లు తాగేందుకు అందించాము కరెంటు కష్టాలు తీర్చాము.

రోడ్లు వేసాము అని చెప్పి గొప్పలు చెప్పుతున్న ఈ మంత్రి హౌసింగ్ బోర్డు భూ విషయములో ఎందుకు నోరు మెదపడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి భూమిని కబ్జా చేసిన వారి పైన కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని, అట్టు అధికారుల పైన ఏ మేరకు ఒత్తిడి ఉందో అర్థం చేసుకోవచ్చు అని బస్తీ వాసులు వాపోతున్నారు. స్థానిక బస్తీ వాసుల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన మంత్రి తలసాని ఇలా భూఅక్రమార్కులతో చేతులు కలిపి స్థానిక పేద ప్రజలను నిలువు దోపిడి చేశారని ఆరోపణలు వెలుగు చూసాయి. ఇలా పేదలను మోసం చేస్తూ భూకబ్జాదారులకు అండగా నిలిచిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని సనత్ నగర్ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారు. పరోక్షంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అవినీతికి, అక్రమాలకు పాల్పడిన వారందరి భరతం పడతామని స్థానిక ఓటర్లు నిర్ణయించుకున్నట్లు సమాచారం. బాపూనగర్ కాలనీ హౌసింగ్ బోర్డు బస్తీ కమిటీ హాల్ ముందున్న భూమిని సాక్షాత్తు స్థానిక మంత్రి అనుచరులు కబ్జా చేశారని బిజెపి సీనియర్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి ఆరోపించారు. కేవలం తన అనుచరులు బాగుపడాలి అందులో తనకు కమీషన్ పొందాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ కబ్జాదారులకు అండగా నిలిచారని ఆయన విమర్శించారు. మంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వహిస్తూ భూ అక్రమాలకు పాడుతున్న వారికి అండగా ఉంటూ తెర వెనక కార్యక్రమాలు నడిపిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు.రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా తమ సత్తా ఏంటో చూపిస్తాం ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్తామని స్థానిక ఓటర్లు హెచ్చరించారు.

### హౌసింగ్ బోర్డ్ స్థలాలు అంటే ఆయనకి ఎనలేని ప్రేమ

మారేడుపల్లిలోని తన నివాసానికి కూతవేటు దూరంలో హౌసింగ్ బోర్డుకు చెందిన రెండెకరాల 28 గుంటలు అందులో 320 గజాల స్థలం 2010లో సాక్షాత్తు మంత్రి సతీమణి పేరుమీద రిజిస్ట్రేషన్ కావడం అప్పట్లో పెద్ద చర్చనీయఅంశంగా మారిన విషయం అందరికీ తెలిసిందే. స్థానిక గూండా రౌడీలు మంత్రిని అడ్డుకుంటే అధికార బలంతో వారిని రౌడీ షీటర్లుగా గుర్తించి జైలు పాలు చేశారు. తాజాగా మారేడుపల్లి రిలయన్స్ ఎదురుగా ఉన్న ఐసిఐసిఐ బ్యాంకు కార్యకలాపాలు నిర్వహిస్తున్న భవనమే అప్పట్లో మంత్రి దోచుకున్న స్థలం.

# ఎన్నికల తర్వాత సర్కారులో ఆలీకి సముచిత స్థానం

- 2024 ఎన్నికల్లో కీలక ప్రచారం చేయనున్న ఆలీ
- ఈసారి ప్రభుత్వంలో కీలకంగా మారనున్న సినీనటుడు
- ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడిగా కొనసాగుతున్న ఆలీ





**విజయవాడ (ప్రశ్న న్యూస్)** ప్రముఖ తెలుగు సినిమా హాస్య నటుడు, టీవీ వ్యాఖ్యాత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ఆలీ ఆ పార్టీలో చురుగ్గా కొనసాగుతున్నారు. దీంతో 2024 సాధారణ ఎన్నికల తర్వాత మరోసారి ఏర్పడే వైఎస్సార్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించనున్నారని సమాచారం. ఇప్పటికే ఏపీ ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడిగా ఆలీ కొనసాగుతున్నారు. వచ్చే ఏడాది ఎన్నికల్లో మరోసారి వైకాపా ప్రభుత్వం ఏర్పడితే ఆలీకి కీలక పదవి రానున్నట్లు తెలుస్తోంది. మైనారిటీ వర్గానికి చెందిన కడప ఎమ్మెల్యే అంజద్ భాషా వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.

### 1000కి పైగా సినిమాల్లో ఆలీ..

ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలోని ముస్లిం కుటుంబంలో పుట్టిన ఆలీ బాల నటుడిగా తెలుగు చలనచిత్ర రంగంలో ప్రవేశించాడు. అనంతరం 1000కి పైగా సినిమాల్లో నటించి, ప్రేక్షకులను అలరించాడు.

### సీతాకోకచిలుక సినిమాలో ఆలీ..

టాలీవుడ్ సినిమా సీతాకోకచిలుక చిత్రం ద్వారా ఆలీ పేరు ప్రఖ్యాతలు పొందారు. అకాడెమీ ఆఫ్ యూనివర్సల్ పీస్ వారు ఆలీకి గౌరవ డాక్టరేట్ ను ఇచ్చి గౌరవించింది. ఆలీ, తన తండ్రి పేరు మీదుగా మహమ్మద్ బాషా చారిటబుల్ ట్రస్ట్ అనే పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి పేదలకు సమాజ సేవ చేస్తున్నారు.

### రెండు సార్లు ఫిలిం ఫేర్ అవార్డులు..

అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి చిత్రానికి ఉత్తమ హాస్య నటుడి గా ఫిల్మ్ ఫేర్ పురస్కారాన్ని సాధించుకున్నారు. సూపర్ సినిమా ఉత్తమ హాస్య నటుడిగా మరోసారి ఫిల్మ్ ఫేర్ పురస్కారం అందింది.

# ఢీలా పడ్డ మైనంపల్లి క్యాడర్

- కానరాని మైనంపల్లి కాన్వాయ్ హల్ చల్
- మల్కాజిగిరిపై మైనంపల్లి ఆశలు వదుకుకున్నారా.?



**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

రోజు రోజుకు మల్కాజిగిరి రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి ఏ నాయకుడు ఎటు వైపు ఉన్నాడు.? ఎటు యంటాడో తెలవని పరిస్థితి, నిన్నటి వరకు ఒక పార్టీలో ఉండే నాయకులు ఈరోజు కండువా మార్చుకోవడం చూస్తే ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు, నిన్నటివరకు బిఆర్ఎస్ కి జైజైలు కొట్టిన నాయకులు హఠాత్తుగా కాంగ్రెస్ జిందాబాద్ అంటున్నారు. ఏది ఏమైనా నేను పిలుస్తే జిల్లాలు నుంచి క్యాడర్ కదలి వస్తారు అని ఉదరకొట్టే మైనంపల్లి హానుమంత్ రావు వెంట సొంత నియోజకవర్గంలో సొంత పార్టీ నేతలు చాలామంది వెల్లకపోవడం చూస్తే మైనంపల్లి మాటలు మైనం లాంటివే అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. నిజానికి మల్కాజిగిరి లో మైనంపల్లి కి ఎదురే లేదు అని అనుకునే సమయానికి డామిట్ కథ మొత్తం అడ్డు తిరిగింది. కొడుకు రోహిత్ కి బిఆర్ఎస్ మెదక్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించలేదనే కోపంతో కెసిఆర్ కుటుంబం పై మంత్రి హరీష్ రావు పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడంతో బిఆర్ఎస్ నుంచి మైనంపల్లి హానుమంత్ రావు వెళ్లాల్సి వచ్చింది. ఇక మల్కాజిగిరి రాజకీయాల్లోకి వస్తే ఇక్కడ హస్తం పార్టీ క్యాడర్ పెద్దగా లేదు. గతంలో ఇన్చార్జిగా ఉన్న నంది కంటి శ్రీధర్ ఆశించిన స్థాయిలో క్యాడర్ను అభివృద్ధి చేయలేదన్నది బహిరంగ రహస్యం. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ క్యాడర్ లేకపోవడం కారణంగా మైనంపల్లి హానుమంత్ రావు తన ప్రచారం కూడా జోరుగా సాగించలేక పోతున్నాని చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కొందరు నాయకులు కూడా భావిషత్ ఆలోచనలో పడి మనస్ఫూర్తిగా పని చేయడంలేదని పార్టీ వర్గాలలోనే గుసగుసలు ఉన్నాయి. ఇప్పటి వరకు బిఆర్ఎస్ లో మైనంపల్లి చేత అణచివేయబడ్డ చాలామంది నాయకులకు ఒక్క సారిగా రెక్కలు వచ్చినట్లు నియోజకవర్గం అంతటా తిరుగుతూ బిఆర్ఎస్ ని మర్రి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని గొంతు చించుకొని అరుస్తున్నారు. అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ కూడా మేము గెలవకపోయినా పర్వాలేదు వీరు మాత్రం గెలవకూడదు అంటూ పరస్పర వ్యూహాలు రచిస్తున్నారు. నిన్నటి వరకు మైనంపల్లి అంటే మల్కాజిగిరి అనే నాయకులు హఠాత్తుగా మర్రి రాజశేఖర్ వెనక నిలబడటం వెనక పెద్ద బాధాకరమైన సంఘటనలే ఉన్నాయి. ఎవరిని కదిలించిన మైనంపల్లి తనపై చేసిన అరాచకాలు చెబుతూ గంటలు గడిపేస్తున్నారు, ఇంత తీవ్ర స్థాయిలో మైనంపల్లి పై వ్యతిరేకత ఉండటం మైనంపల్లికి శాపం లాగా మారింది తన వెంట కార్పొరేటర్లు అందరూ వస్తారు అని ఊహించిన మైనంపల్లి వెనక కేవలం ఇద్దరూ వెళ్లడం మైనంపల్లి అసహనానికి కారణంగా మారింది. నేను మైనంపల్లి డై హార్ట్ ఫ్యాన్ అని చెప్పుకున్న గౌతమ్ నగర్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్ సైతం మైనంపల్లికి బై బై చెప్పేసి మర్రి కి జై కొట్టారు. మీటింగ్లలో కూడా మైనంపల్లి హనుమంత రావు కిందిస్థాయి టిఆర్ఎస్ కేడర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం చూస్తే ఆయన అసహనం ఏ స్థాయికి చేరుకుందో ప్రజలు గమనిస్తున్నారు. మెదక్ ప్రజల కోసమే తాను రాజీనామా చేశానంటూ చెబుతున్న మైనంపల్లికి మల్కాజిగిరి ప్రజలతో పని ఏంటి అని ప్రతిపక్షాలు బహిరంగంగానే ప్రజల ముందుకి తీసుకుని వెళ్తున్నారు. ఇదంతా చూస్తుంటే మైనంపల్లికి 2018లో వచ్చిన 73000 మెజారిటీ కాస్త డిపాజిట్లు గల్లంతయ్యే స్థాయికి చేరిందని ఇంటిలిజెన్స్ వర్గాలు, సర్వేలు చెబుతున్నాయి. గతంలో కార్యకర్తలు నాయకులతో వివరించే సైలి ఇప్పుడు కూడా మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ నాయకులతో కూడా వ్యవహరిస్తున్నట్లు అది గమనించిన కొందరు కాంగ్రెస్ నాయకులు తమ భవిష్యత్తు ఆలోచనలో పడ్డారని కాంగ్రెస్ అంతర్గత నాయకులే చెబుతున్నారు. ఏది ఏమైనా రానున్న ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం లో అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ మధ్య ఉన్న విభేదాలు కారణంగా మల్కాజిగిరి నియోజకవర్గం లో బిజెపి బలంగా ఎదిగే దారులు కనిపిస్తున్నాయి.

# చౌటుప్పల్ సభలో కెటీఆర్ హామీ



**భువనగిరి (ప్రశ్న న్యూస్):** ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత జాబ్ క్యాలెండర్‌పై దృష్టి పెడుతామని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మునుగోడు దుస్థితికి కారణమైన కాంగ్రెస్‌పై మండిపడ్డారు. 60 ఏళ్ల పాటు మనుగోడు ప్రజలను ఇబ్బందులకు గురి చేసింది ఎవరి ప్రశ్నించారు.గతంలో ఆ పార్టీకి 11 ఛాన్స్‌లు ఇచ్చినా ఏం చేశారంటూ మండిపడ్డారు. టీపీసీసీ అధ్యక్షుడు మూడు గంటలు పొలాలకు కరెంట్ చాలని చెబుతున్నాడని.. మరి మూడు గంటలు కరెంట్ సరిపోతుందో.. లేదో చెప్పాల్సింది ప్రజలేనన్నారు. కరెంటు కావాలో.. కాంగ్రెస్ కావాలో తేల్చుకోవాలన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.5వేలకు పెంచుతామన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18ఏళ్లు నిండిన మహిళలకు రూ.3వేలు అందించనున్నట్లు తెలిపారు. అలాగే అసైన్డ్ భూముల ఉన్న వారికి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు చెప్పారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీజేపీ సిద్ధాంతాలను కాంగ్రెస్‌లో అమలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఒక్కసారి సైతం విమర్శించలేదన్నారు. కాంగ్రెస్ హవా అనేది సామాజిక మాధ్యమాల్లో ప్రచారం మాత్రమేనంటూ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ 80 సీట్లలో విజయం సాధించి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో మైనారిటీలకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం చాలా చేసిందని, వారి మద్దతు తమకే కుంటుందని పేర్కొన్నారు. రైతుబంధు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఈసీని రెండుసార్లు కోరామని కేసీఆర్ పేర్కొన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్‌కు లేని అడ్డంకి రైతుబంధుకు ఎందుకు అంటూ ప్రశ్నించారు.

# ఢిల్లీలో మరింత తీవ్రమైన వాయు కాలుష్యం

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరింత తీవ్రమైంది. నగరంలో ఎప్పుడూ ఉండే కాలుష్య వాతావరణానికి శీతాకాలంలో కురిసే పొగమంచు తోడైంది. పొగమంచులో దుమ్మదూళి రేణువులు పేరుకుపోయి కాలుష్యం పెరుగుతున్నది. పైగా పంజాబ్ సహా పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల కాల్చివేతతో వచ్చే పొగలు ఢిల్లీ కాలుష్యాన్ని మరింత తీవ్రం చేస్తున్నాయి.బుధవారం ఉదయం ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత అత్యంత తీవ్ర స్థాయికి చేరుకున్నదని, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తెలిపింది. తీవ్ర కాలుష్యం కారణంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 400 దాటిందని వెల్లడించింది. అశోక్ విహార్ ఏరియాలో 405గా, జహంగీర్‌పురి ఏరియాలో 428గా, మేజర్ ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియం దగ్గర 404గా, ద్వారకా సెక్టార్ 8 వద్ద 403గా ఏక్యూఐ ఉన్నదని సీపీసీబీ ప్రకటించింది.



Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588